ముఖ్యమంత్రి సభను గుర్తుండిపోయేలా చేద్దాం : గిరిధర్‌రెడ్డి

జహీరాబాద్, మే 19, ప్రభాతవార్త: ఈ నెల 23న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జహీరాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు హాజరవుతున్నందున ముఖ్యమంత్రి పర్యటన సభ గుర్తుండి పోయేలా సభను సక్సెస్ చేయాల్సిన వసరం ప్రతి పార్టీ శ్రేణిపై ఉందని సెట్విన్ కార్పోరేషన్ రాష్ట్ర చైర్మన్ ఎన్ గిరిధర్‌రెడ్డి అన్నారు. సోమవారం సిఎం పర్యటనను పురష్కరించుకుని పార్టీ కార్యకర్తలతో సన్నాహక సమావేశాన్ని పట్టణంలో నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్,మాజీ మంత్రి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్, సెట్విన్ చైర్మన్ ఎన్ గిరిధర్‌రెడ్డిలు హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. సిఎం సభకు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి పార్టీ శ్రేణులు, అభివృద్ధికి కాంకించేవారు తరలివచ్చేలా కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి పార్టీ మండల అధ్యక్షులపై ఉందన్నారు. కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటి చైర్మన్, వైస్ చైర్మన్, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసి సభ్యులు, మాజీ జడ్పీటిసి సభ్యులు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం : తహసీల్దార్

గుమ్మడిదల, మే 8(ప్రభాతవార్త) :
మండల కేంద్రంలో ఆరు రోజుల నుంచి జరుగుతున్న వాలీబాల్ వేసవి కాలపు క్రీడ కోచింగ్ క్యాంపును బుధ వారం తహసిల్దార్ పరమేశం సందర్శించారు. అనంతరం క్రీడాకారులతో కార్యాచరణ చేసుకొని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. చదువుతో పాటు క్రీడలు ముఖ్యం అని క్రీడలు ఆడటంవల్ల శారీరికంగా మానసికోల్లా సం, దేహదారుడ్యాన్ని పెంచుకోవడానికి దోహదపడతాయన్నారు. యువతీ యువకులు జీవన శైలిలో ఒకరోజు కనీసం 30 నిమిషాల పాటు తమకు నచ్చిన క్రీడాలను ఎంచుకొని వ్యాయామం చేయడం వల్ల ఆరోగ్యంగా మానసికంగా ఉల్లాసం పొందాలని అన్నారు. అనంతరం క్రీడాకారులతో వాలీబార్లు కొద్దిసేపు ఆడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, చిమ్మూల గోవర్ధన్ రెడ్డి,వాలీబాల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మహ్మద్ జానీ,తుడుం శ్రీనివాస్ సమ్మర్ క్యాంప్ కోచ్ లు మచ్చేందర్ రెడ్డి, నరసింగరావు, ఖాజా, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్ మను చౌదరి

ప్రజావాణి దరఖాస్తులను
సత్వరమే పరిష్కరించాలి
సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:
ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. ప్రజావాణిలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సమస్యల పరిష్కారానికి వస్తుంటారని వారికి న్యాయం చేసి తిరిగి దరఖాస్తు చేసుకోకుండా చేడాలన్నారు. ప్రజావాణిలో దరఖాస్తు చేసుకుంటే సమస్య పరిష్కారం అవుతుందన్న నమ్మకం ప్రజల్లో పెరిగిందన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయొద్దన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్, డిఆర్వో నాగరాజమ్మ, డిఆర్‌డిఎపిడి జయదేవ్ ఆర్యా, వివిధశాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలని ప్రజావాణిలో ఫిర్యాదు

ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న సభ్యులు

సంగారెడ్డి మున్సిపాలిటీ, మే 19, ప్రభాతవార్త : ప్రభుత్వ భూమిలో చేపడుతున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు సామాజిక కార్యకర్తలు ఎం.శ్రీధర్, కె.శ్రీనివాస్ తెలిపారు. సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రోడ్డుకు ఆనుకుని ఉన్న ప్రభుత్వ స్థలంలో కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు దాదాపు తొమ్మిది వందల గజాల ప్రభుత్వ భూమిలో ఎలాంటి ఇండ్లు లేకుండా, ఇంటి నెంబర్‌లు పొంది అధికారులను తప్పుదారి పట్టించి, రాజకీయ పలుకుబడితో 59జిఓ ప్రకారం క్రమబద్ధికరణ చేసుకొని నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేస్తున్నారని, వెంటనే నిర్మాణాలు తొలగించి విలువైన ప్రభుత్వ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.చంద్రశేఖర్‌కి వినతి పత్రం ఇచ్చినట్లు వారు తెలిపారు.

హమాలీల కొరత లేకుండా చూడాలి
సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

సిద్దిపేట రూరల్, మే 19, ప్రభాతవార్త : సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని బండచర్లపల్లిలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల సమస్యలను, కొనుగోలు తీరును అడిగి తెలుసుకున్నారు. రైతుల నుంచి సేకరించిన ధాన్నాన్ని తరలించడానికి హమాలీల కొరత ఉందని అదనపు కలెక్టర్‌కు వివరించారు. హమాలీల కొరత లేకుండా చూడాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ తేమ శాతం కొలిచి నిర్ణీత తేమ శాతం రాగానే తూకం వేసి మిల్లులకు తరలించాలన్నారు. ధాన్యం మిల్లులకు తరలించడానికి సమస్యలు వస్తే వెంటనే అధికారుల దృష్టికి తేవాలన్నారు. ఆయన వెంట సివిల్ సప్లై డిఎం ప్రవీణ్, జిల్లా సహకార అధికారి నాగేశ్వరరావు,తహశీల్దార్ తదితరులు ఉన్నారు.

వచన కవిత్వంలో అవార్డు అందుకున్న ఉపాధ్యాయురాలు
సంగారెడ్డి, మే 19 ప్రభాతవార్త :
సంగారెడ్డికి చెందిన తెలుగు ఉపాధ్యాయురాలాగా పనిచేస్తున్న కొండాపురం లక్ష్మీ వచన కవిత్వంలో ఉత్తమ అవార్డు లభించింది. అనంత సాహితీ సాంస్కృతిక వేదిక రెండవ సంవత్సర వార్షికోత్సవం సందర్భం గా కీ.శే శ్రీరాములు స్మారక వచన కవిత్వంలో ఖిసంబురపు వాగుఖిఖి వచన కవిత ఉత్తమ కవితల జాబితాలో ఎంపిక అయ్యింది. హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో కార్యక్రమంలో ఉత్తమ కవిత అవార్డు గెలుచుకు న్నారు. ఈ సందర్భంగా రూ.2116 నగదు మరియు మెమోంటోను నిర్వాహకులు అందజేశారు

అవార్డు అందుకుంటున్న లక్ష్మీ

నకిలీ డాక్టర్లు వెలుగులోకి..
మెడికల్ కౌన్సిల్ విస్తృత తనిఖీలు

సంగారెడ్డి బ్యూరో, మే 19, ప్రభాతవార్త:
జిల్లా కేంద్రంతోపాటు ఇతర పట్టణాలలో అనుమతులు లేకుండా ఆసుపత్రుల నిర్వహణ, అర్హత లేకుండా వైద్యులుగా చలామణి అవుతున్న విషయాలు రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ తనిఖీలలో వెలుగు చూశాయి.రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ బృందం సభ్యులు పలు కోణాలలో జరిపిన తనిఖీలు, విచారణలో ఆసక్తికర వాస్తవాలు బయటకు వచ్చాయి. జిల్లా కేంద్రమైన సంగారెడ్డితోపాటు జిల్లా వ్యాప్తంగా ఈ వ్యవహారం చర్చనీయాంశమైంది. అర్హతలు లేకున్నా డాక్టర్లుగా చలామణి అవుతూ ధనార్జన ధ్యేయంగా ఆసుపత్రులను నిర్వహిస్తున్నట్లు విచారణలలో బహిర్గతమైంది. ఈనెల 10న తెలంగాణ మెడికల్ కౌన్సిల్, సభ్యులు ఐదు బృందాలుగా ఏర్పడి జిల్లావ్యాప్తంగా పలు మండలాల్లో తనిఖీలు నిర్వహించారు. ఒక బృందం సభ్యులు సంగారెడ్డి పట్టణంలో వలు ప్రైవేటు ఆసుపత్రులలో తనిఖీలు నిర్వహించారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు జిల్లాలో తనిఖీలు నిర్వహించగా అనుమతులు లేకుండా ప్రైవేటు ఆసుపత్రులను నిర్వహిస్తున్న 15 ఆసుపత్రులకు గుర్తించి వాటిపై శాఖవరమైన చర్యల నిమిత్తం జిల్లా కలెక్టర్‌కు, వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ఫిర్యాదు చేశారు. జిల్లా కేంద్రంతోపాటు జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో అనుమతులు లేని ఆసుపత్రులు అర్హతలేని వైద్యులు వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నట్లు తనిఖీల్లో తేటతెల్లమైంది. నకిలీ వైద్యుల వ్యవహారం రోజురోజుకు ముదురుతుండడంతో పూర్తిస్థాయి విచారణ జరిపి శాఖపరమైన కఠిన చర్య తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్ర వైద్య బృందం కూడా జిల్లా కేంద్రంతోపాటు, పలు పట్టణాలలో తనిఖీలు నిర్వహించింది. అర్హతలేని డాక్టర్ల సర్టిఫికెట్లు, అనుమతి లేని ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్ల డాక్యుమెంట్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించడంతో నిబంధనలు అతిక్రమించిన, ప్రైవేటు డాక్టర్లు, ఆసుపత్రి యాజమాన్యాలలో అలజడి మొదలైంది. రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ బృందం రాకను చూసి కొన్ని ప్రైవేటు ఆసుపత్రుల వారు తమ క్లినికల్ అప్పటికప్పుడే మూసివేశారు.. వచ్చిన ఆరోపణలపై పూర్తిస్థాయి విచారణ జరిపి మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటివరకు జరిగిన పరిణామాలు, తనిఖీలు, విచారణల నేపథ్యంలో జిల్లాకేంద్రంతోపాటు, జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లోని ప్రైవేటు ఆసుపత్రుల

తనిఖీలు నిర్వహిస్తున్న రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు (ఫైల్‌ఫొటో)

నిర్వాహకులు, డాక్టర్లు జాగ్రత్తపడుతున్నారు. వైద్య ఆరోగ్యశాఖ నియమ నిబంధనల ప్రకారం నడవకపోతే కఠిన చర్యలు తప్పవని భావించిన వారు అప్రమత్తమయ్యారు. తనిఖీలు నిర్వహించడంతో మరింత జాగ్రత్త పడుతున్నారు. ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన డాక్టర్లు అందుకు భిన్నంగా వ్యవహరిస్తుండడంతో జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న సంఘటనలను చూసి పలువురు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. నకిలీ డాక్టర్లు, అనుమతి లేని ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని, వారిని ప్రోత్సహిస్తున్న అధికారులపైనా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

23న జహీరాబాద్, ఝరాసంగంలో సిఎం పర్యటన
-బసవేశ్వర, ఓవర్‌బ్రిడ్జి, ఎలట్రిక్ వాహనాలు, కేంద్రీయ భవనాలు ప్రారంభం.. ఏర్పాట్లను పరిశీలించిన ఎంపి, కలెక్టర్

జహీరాబాద్, మే 19, ప్రభాతవార్త: ఈ నెల 23న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జహీరాబాద్ నియోజకవర్గంలో పర్యటించి పలు ప్రారంభోత్సవాలు చేయనున్న సందర్భంగా సోమవారం ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌తో కలిసి సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ మాట్లాడుతూ జహీరాబాద్ పట్టణ శివారులో జాతీయ రహదారి పక్కలో ఏర్పాటు చేసిన విశ్వగురువు మహాత్మా బసవేశ్వర విగ్రహావిష్కరణ, పట్టణంలోని జాతీయ రహదారిపై నిర్మించిన రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రారంభోత్సవం, ఝరాసంగంలో నిర్మించిన కేంద్రీయ విద్యాలయ భవన ప్రారంభోత్సవం, పట్టణంలోని మహీంద్రా ఆండ్ మహీంద్రా కార్మాగారంలో ఎలట్రిక్ వాహనాలు తయారీతో పాటు నీమ్జ్ పరిశ్రమల పౌండేషన్‌ల కార్యక్రమాలను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ కలెక్టర్, పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డిఎస్‌పి రామ్మోహన్‌రెడ్డి, సిఐ శివలింగం, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి, మాజీ మంత్రి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్, ఝరాసంగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంతరావు పాటిల్, డిసిసి ఉపాధ్యక్షులు కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ క్రాంతి, ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్

కేంద్రీయ విద్యాలయంను ప్రారంభించనున్న సిఎం

ఝరాసంగం, మే 19, ప్రభాతవార్త: ఈ నెల 23న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఝరాసంగంకు రానున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హన్మంతరావుపాటిల్ పేర్కొన్నారు. ఝరాసంగంలో నిర్మించిన కేంద్రీయ విద్యాలయ భవనాన్ని ప్రారంభించనున్నట్లు వివరించారు.

ఝరాసంగంకు ముఖ్యమంత్రి రాకను పురస్కరించుకుని కొనసాగుతున్న ఏర్పాట్లను సోమవారం ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ ఆగమ చంద్రశేర్‌లు అధికారులు, నాయకులతో కలిసి పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్వటనను విజవంతం చేసేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు సమీక్షించుకున్నారు.

పైవేటు పాఠశాలల ఫీజుల నియంత్రణపై కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ట్రస్మా నాయకులు

సిద్దిపేట అర్బన్, మే 19,ప్రభాతవార్త : ప్రైవేటు పాఠశాలల ఫీజుల నియంత్రణ మానటరింగ్ కమిషన్ ముసాయిదా చట్టం అమలుపై అభిప్రాయాలు, అభ్యంతరాలు, సూచనలు తెలియజేస్తూ ట్రస్మా రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు సోమవారం జిల్లా ట్రస్మా ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షులు నర్స రెడ్డి మాట్లాడుతూ వర్గీకరణకు సంబంధించిన స్పష్టత లేకపోవడం శోచనీయమని అన్నారు. పారదర్శకమైన, స్పష్టమైన మార్గదర్శకాలు ముసాయిదాలో చేర్చాలని కోరారు. పాఠశాల స్థాపన అభివృద్ధి కోసం తీసుకున్న రుణలు తిరిగి చెల్లించేందుకు అవసరమైన ఫీజు వసూలుకు ముసాయిదా సదుపాయం లేకపోవడం బాధాకరమన్నారు. ఫీజుకు సంబంధించిన సదుపాయం కల్పించాలన్నారు. ప్రతి ఏటా డిఎఫ్‌ఆర్‌ఓ నుంచి ఫీజు అమోదం తీసకోవాలన్న నిబంధన దాదాపు 12000 వేల పాఠశాలల దృష్ట్యా అసాధ్యమైన ప్రమాణ పత్రభారాన్ని కలిగిస్తుందని ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుభాష్ అన్నారు. అందులో 90 శాతం బడ్జెట్ పాఠశాలలే ఉన్నాయన్నారు. డిఎఫ్‌ఆర్‌ఓ ఫీజుల అమోదానికి తగిన కాలపరిమితులు పాటించాల్సిన నిబంధనను చేర్చాలన్నారు. క్యాష్ ద్వారా ఫీజు వసూలును నిషేధించడం అసౌకర్యంగా మారుతుందన్నారు. కార్యక్రమంలో ట్రస్మా నాయకులు రాజేందర్, యాదగిరి, అంజయ్య, మహిపాల్‌రెడ్డి, నారాయణరెడ్డి, శైలేందర్ తదితరులు ఉన్నారు.

క్రీడా ప్రాంగణాల పేరిట నిధుల దుర్వినియోగం
*** స్థలం లేకున్నా బోర్డులు ఏర్పాటుచేసి లక్షలు స్వాహా * ఏ గ్రామంలో చూసినా ఇదే తంతు**

గజ్వేల్, మే 19 (ప్రభాతవార్త):
గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామంలో తెలంగాణ క్రీడా ప్రాంగణం ఏర్పాటుచేసి లక్షల రూపాయలను స్వాహాచేశారు. గజ్వేల్ నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన గ్రామ పంచాయతీలలో ప్రతి గ్రామానికి ఒక తెలంగాణ క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు గత ప్రభుత్వం ఎన్‌ఆర్ ఈజిఎస్ నిధులు మంజూరు చేయగా గ్రామ పంచాయతీలో కార్యదర్శి, సర్పంచులు గుంట స్థలం లేని వద్ద తెలంగాణ క్రీడా ప్రాంగణం బోర్డులు ఏర్పాటు చేసి లక్షల రూపాయలను దండుకున్నారు. ఏ గ్రామంలో చూసినా గ్రామశివారులో కనీస సౌకర్యం లేకుండా క్రీడాప్రాంగణం బోర్డులు ఏర్పాటు చేశారు. క్రీడా ప్రాంగణం అంటే కనీసం ఒక ఎకరం నుండి రెండు ఎకరాలలోపు స్థలం ఉంటే యువత, విద్యార్థులు, పిల్లలు ఆడుకునేందుకు వీలుగా ఉంటుంది. కానీ అందుకు విరుద్దంగా గత బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులు, అధికారులు ఇష్టంవచ్చినట్లుగా నిధులు వెచ్చించి గ్రామాల్లో అభివృద్ధి పనులను నాణ్యత లేకుండా చేశారు. స్థలం లేని వద్ద బోర్డులు ఏర్పాటుచేసి డబ్బులు డ్రా చేసుకున్నారు. గజ్వేల్ మండల పరిధిలోని గిరిపల్లి గ్రామంలో ఓ ప్రైవేట్ వెంచర్‌కు తెలంగాణ క్రీడాప్రాంగణం బోర్డు ఏర్పాటు చేశారు. అలాగే ధర్మారెడ్డిపల్లి, ప్రజ్ఞాపూర్‌లో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో క్రీడా ప్రాంగణం బోర్డులు ఏర్పాటు చేశారు. వర్గల్ మండలంలోని గౌరారం వద్ద శ్మశానవాటిక ప్రాంతంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేశారు. శ్మశానవాటిక దగ్గర క్రీడలు ఆడడానికి యువత, విద్యార్థులు వెనుకాడుతున్నారు. గత ప్రభుత్వం ఏ ఉద్దేశంతో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసిందో తెలియదు కానీ ఏ గ్రామంలో

గౌరారంలోని శ్మశానవాటిక పక్కన ఉన్న క్రీడా ప్రాంగణం

చూసినా క్రీడాప్రాంగణానికి కనీససౌకర్యం లేకుండా ఉన్నాయి. గతంలో గ్రామ సర్పంచ్‌లకు పనులు లేకపోవడంతో ఎన్‌ఆర్‌ఈజిఎస్ నిధులను వాడుకొని ఇష్టం వచ్చిన విధంగా నిధులు డ్రా చేశారు. ఏదో ఒకపథకం ఏర్పాటుచేసి సర్పంచ్‌లు లాభపడే విధంగా చేసుకున్నారు. తెలంగాణ క్రీడా ప్రాంగణం అని ఒక కమాన్ ఏర్పాటు చేస్తే సుమారు రూ.20వేల నుండి రూ.30వేల వరకు డబ్బులు డ్రా చేసుకున్నారు. తెలంగాణ క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు అప్పటి ప్రభుత్వం రూ.5 లక్షల నిధులు మంజూరు చేయగా ఏ ఒక్క గ్రామపంచాయతీలో కార్యదర్శి ప్రజాప్రతినిధి సంపూర్ణంగా పనిచేయకుండా నిధులు డ్రా చేసుకున్నారు. కొన్ని గ్రామాల్లో బోర్డులు సైతం లేకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది.

అధికారులు ప్రజాప్రతినిధులకు తొత్తులుగా వ్యవహరించి నిధులు దుర్వినియోగం చేశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు నియోజకవర్గంలో ఇలాంటి అభివృద్ధి పనుల పేరిట చేయని పనులు చేసినట్లు గా నిధులు కాజేశారు.

గత ప్రభుత్వంలో గజ్వేల్ నియోజకవర్గంలో నిధులకు కొరత లేకపోవడంతో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తమకు ఇష్టం వచ్చిన విధంగా అభివృద్ధి పనుల పేరు చెప్పి డబ్బులు డ్రా చేసి అభివృద్ధిని అంతంత మాత్రమే చూపించారు. ఇవేకాకుండా ప్రతి గ్రామంలో హరిత వనం, డంపింగ్ యార్డులుతో పాటు పలు అభివృద్ధి పనులలో కూడా నిధులను దుర్వినియోగం చేసినట్లు తెలుస్తోంది.

చౌటకూరులో మాసం దుకాణాన్ని సీజ్ చేస్తున్న అధికారులు

'వార్త' ప్రభావం
చౌటకూరులో మాసం దుకాణం సీజ్

చౌటకూరు, మే 19, ప్రభాతవార్త: వారం రోజుల క్రితం కోసిన మేక తలకాలయను(కుళ్లిన మాంసాన్ని) అమ్ముతున్న దుకాణాన్ని సోమవారం మండల పశువైద్యాధికారి, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ వసంత కుమారి ఆదేశాల మేరకు సీజ్ చేశారు. చౌటకూరులో పాత మాంసాన్ని అమ్ముతున్నట్లు 'ప్రభాతవార్త' ఈనెల 19న చౌటకూరులో 'కుళ్లిన మాసం విక్రయం, బుధవారం కోసిన మేక తలకాయ ఆదివారం విక్రయం' శీర్షికతో కుళ్లిన మాంసాన్ని విక్రయిస్తున్న విషయాన్ని వెలుగులోకి తెచ్చిన విషయం పాఠకులకు విధితమే. వార్తా కథనానికి స్పందించిన జిల్లా పశువైద్యాధికారి,మండల ప్రత్యేక అధికారి వసంతకుమారి స్పందించి మండల పశువైద్యాధికారిని దుకాణాన్ని తనిఖీ చేసి సీజ్ చేయాలని ఆదేశించడంతో మండల పశువైద్యాధికారి గ్రామంలోని ధన్‌రాజ్ మటన్, చికెన్ సెంటర్‌ను తనిఖీచేసి సీజ్ చేశారు. కుళ్లిపోయిన మాంసాన్ని అమ్ముతున్నారంటూ గ్రామానికి చెందిన బైరు కిరణ్ పంచాయితీ కార్యాలయంల సోమవారం ఫిర్యాదు చేయడంతో స్పందించిన పంచాయితీ కారోబార్ జాఫర్ దుకాణయజమాని ధన్‌రాజ్కుఉ నోటీసు అందచేశారు. గ్రామంలో పంచాయితీ అనుమతి లేకుండా ఎలాంటి మాంసం దుకాణాలను ఏర్పాటు చేసినా చట్టక్రారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మంజీరాలో మునిగి రైతు మృతి

చౌటకూరు, మే 19, ప్రభాతవార్త: మండల పరిధిలోని కోర్పోల్ గ్రామ శివారులోని మంజీరా నదిలో మునిగి రైతు మృతి చెందిన సంఘటన ఆదివారం జరిగింది. పుల్‌కల్ ఎస్ఐ పాటిల్ క్రాంతికుమార్ కథనం ప్రకారం... గ్రామానికి చెందిన నారన్నగారి వెంకటరెడ్డి(53) మంజీర నది తీరంలోగల వ్యవసాయ భూమిలో పంటలను సాగు చేసుకుంటూ జీవనాన్ని సాగిస్తున్నాడన్నారు. పొలానికి సాగు నీరు అందించేందుకు నదిలో మోటారు పంపుసెట్‌ను ఏర్పాటు చేసుకుని ఉన్నాడన్నారు. పంపుసెట్ మరమ్మతుకు రావడంతో ఆదివారం సాయంత్రం మంజీర నదిలోకి దిగ పంపుసెట్‌ను బయటకు తీసే క్రమంలో నదిలో వెంకటరెడ్డి గల్లంతయ్యాడన్నారు. అటుగా ఉన్న మరికొందరు రైతులు నదిలోకి దిగి వెంకటరెడ్డి కోసం గాలించినా ప్రయోజనం లేకపోవడంతో సోమవారం ఉదయం నదిలో గాలించగా వెంకటరెడ్డి శవమై తేలాడన్నారు. మృతుడి భార్య విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు వెంకటరెడ్డికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

పిడుగుపాటుకు ఎద్దు మృతి

మృతి చెందిన ఎద్దు

నాగల్‌గిద్ద, మే 19, ప్రభాతవార్త: పిడుగుపాటుకు ఎద్దు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని గౌడ్గం జన్వాడలో సోమవారం జరిగింది. గ్రామానికి చెందిన రైతు పుండ్లిక్ పాటిల్ వ్యవసాయ పొలంలో ఎద్దును మేపుతున్న క్రమంలో పిడుగుపడి ఎద్దు మృతిచెందిందన్నారు. ఎద్దు విలువ రూ. 80 వేల వరకు ఉంటుందని, పేద రైతునైన తనను ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు పండ్లిక్ పాటిల్ వినతి చేశారు.

జూదగాళ్ల అరెస్టు
3 సెల్‌ఫోన్లు, 3 ద్విచక్ర వాహనాలు, రూ. 44 వేల నగదు స్వాధీనం

న్యాల్‌కల్, మే 19, ప్రభాతవార్త: మండల పరిధిలోని చాల్కి గ్రామ శివారులో జూదం ఆడుతున్న ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ చల్లా రాజశేఖర్ పేర్కొన్నారు. వ్యవసాయ పొలం వద్ద పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు సిబ్బందితో దాడి చేయడం ముగ్గురు వ్యక్తులు ముక్కలాట ఆడుతుండగా పట్టుకున్నామన్నారు.జూదగాళ్ల నుంచి మూడు సెల్‌ఫోన్లు, మూడు ద్విచక్ర వాహనాలు, 44 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చల్లా రాజశేఖర్ వివరించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ నిందితుడికి ఏడు రోజుల జైలుశిక్ష

గుమ్మడిదల మే19(ప్రభాతవార్త) : డ్రంక్ అండ్ డ్రైవ్‌లో యువత జీవితాలను పాడు చేసుకోవద్దు ఎస్ఐ భరత్‌భూషణ్ సూచించారు. తల్లిదండ్రులు, భార్యపిల్లలు తమపట్ల భవిష్యత్తు కలిగి ఉంటారని అలాంటివారిని ఇబ్బంది పెట్టకుండా సరైన మార్గంలో యువత నడవాలని ఎలాంటి చెడు అలవాట్లకు బానిస కాకుండా చైతన్యం పొందాలని సూచించారు. 17వ తేదీన గుమ్మడిదల, కానుకుంట ఎక్స్‌రోడ్డు వద్ద గుమ్మడిదల పోలీస్ సిబ్బంది డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తుండగా నరేందర్‌గౌడ్ తండ్రి రాజుగౌడ్ తండ్రి కిష్టాగౌడ్, వయస్సు 40 కుల

అవార్డులు బాధ్యతను పెంచుతాయి

-సర్కిల్ దళితరత్న అవార్డు గ్రహీతలు

అత్తాపూర్ మే19,ప్రభాతవార్త :

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహనీయుల 134వ జయంతి ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు మాదిగ ఆధ్వర్యంలో సోమవారం సికింద్రాబాద్ క్లాసిక్ గార్డెన్ ఫంక్షన్‌లో దళిత రత్న అవార్డుల ప్రధానోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు చైర్మన్ ఇటుకరాజు, ఎమ్.ఆర్.పి.ఎస్ జాతీయ నాయకులు వనం నర్సింహా మాదిగ ,సర్కిల్ వ్యవస్థాపక అధ్యక్షులు పోయిల జీవన్ దాస్‌ల చేతుల మీదుగా దళితరత్న అవార్డులను రాజేంద్రనగర్ సర్కిల్‌కి చెందిన మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....నిస్వార్థంగా సమాజానికి తమ బాధ్యతగా దళిత జాతికి సేవలందిస్తున్న వారికి ఈ దళిత రత్న అవార్డు ప్రధానంతో సమాజం పట్ల మెరుగైన సేవలు అందించడంలో ఇంకా బాధ్యత పెరుగుతుందని అన్నారు. అవార్డు అందుకున్న వారిలో పొయిల మోహన్ రావు,టి.ఆర్.శ్రీరాములు మాదిగ,గోల్కొండ రాజు కుమార్ మాదిగ,జాలిగం జనార్దన్ మాదిగ,పలుగుచెరువు మహేష్ మాదిగ, ఎడ్లకాడి సూర్యం మాదిగ,ఎన్. వెంకటేష్ మాదిగ,వీర్లపల్లి నవీన్ మాదిగ,యంజాల కిషోర్ మాదిగ,చంద్రయ్య మాదిగలు ఉన్నారు.

ప్రశాంత వాతావరణలో పండుగలు జరుపుకోవాలి

-రాజేంద్రనగర్ ఎసిపి శ్రీనివాస్

అత్తాపూర్ మే19,ప్రభాతవార్త :

కులమతాలకు అతీతకంగా పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎసిపి శ్రీనివాస్ పేర్కొన్నారు.సోమవారం అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముస్లిం మతపెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ....బక్రీద్ పర్వదినని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మన మతాన్ని, సంస్కృతిని మనం పాటి స్తూనే ఇతరుల మతాలను గౌరవిస్తేనే సోదర సౌభాతృత్వం పెరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సహకరించాలని నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బక్రీద్ పండుగకు సంబంధించిన పలు సూచనలను మతపెద్దలకు సూచించారు.ఈ కార్యక్రమంలో సిఐ నాగేశ్వర రావు,ఎస్ఐ,తదితరులు పాల్గొన్నారు.

శాస్తిపురంవార్డులో డిప్యూటీ కమిషనర్ తనిఖీ

అత్తాపూర్ మే19,ప్రభాతవార్త :

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఎప్పటికప్పుడు చెత్త సేకరణ చేస్తూ కాలనీలను సిబ్బంది శుభ్రంగా ఉంచాలని డిప్యూటీ కమిషనర్ రవి కుమార్ పేర్కొన్నారు.సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శాస్తిపురం వార్డులోని ఆదిబా మసీదు వద్ద జివిపిని డిప్యూటీ కమిషనర్ రవి కుమార్ తనిఖీ చేశారు.రాత్రి షిఫ్ట్ సమయంలో చెత్తను తొలగించనందుకు రాంకీకి 10000/ జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....సిబ్బంది పరిసరాలను ఎప్పటికప్పుడు క్లీన్ చేస్తూ విధులను శుభ్రంగా ఉంచాలని సూచించారు.ప్రజలకు కూడా స్వచ్ఛ రాజేంద్రనగర్‌కు సహకరించాలని సూచించారు.

మృతుల కుటుంబాలను అన్ని విధాల ఆదుకోవాలి : రాజేష్ కుమార్ అగర్వాల్

చార్మినార్,మే 19 ప్రభాతవార్త : పాతబస్తీ గుల్జారాహౌస్ అగ్ని ప్రమాదం మృతుల కుటుంబాలను అన్ని విధాల ఆదుకోవాలని సీనియర్ బిఆర్ఎస్ నాయకులు,ప్రముఖ వ్యాపార వేత్త రాజేష్ కుమార్ అగర్వాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఒకే కుటుంబానికి చెందిన పది హేడు మంది అగ్ని ప్రమాదంలో మృతి చెందడం చాలా దురదృష్టకరమని ఆయన తెలిపారు.అగ్ని ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు తగిన ఆర్థిక సహాయం చేసి అన్ని విధాల ఆదుకోవాలని,ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృత్తం కాకుండ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.రాజేష్ కుమార్ అగర్వాల్ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

జూన్ 2వ తేదీలోగా ఉద్యోగుల సమస్యలు పరిష్కారించాలి

సైఫాబాద్, మే 19 ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ఎంప్లాయిస్ కో-ఆర్డినేషన్ కమిటీ పనిచేస్తుందని, ఉద్యోగ సంఘాలకు ఎంత మాత్రం వ్యతిరేకత కాదని కమిటీ తెలిపింది. ఈ మేరకు సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిటీ ప్రతినిధులు మాజీ వి.శ్రీనివాస్‌గౌడ్, శాసన మండలి మాజీ స్పీకర్ స్వామిగౌడ్, నాయకులు పాతూరి సుధాకర్‌రెడ్డి, దేవిప్రసాద్, విఠల్ తదితరులు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను తెలంగాణ అవిర్భావ దినోత్సవం జూన్ 2వ తేదీలోగా పరిష్కారించాలని, ఐదు డిఎలను ప్రకటించాలని, అలాగే పిఆర్సీని ప్రకటించాలని, పెన్షనర్స్‌కు బెనిఫిట్స్‌తోపాటు, పాత పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని, హెల్త్ కార్డులు ప్రతి ఒక్కరికి ఇవ్వాలని, ప్రతి కార్పోరేట్ ఆసుపత్రిలో క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ కొసాగించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, గత ఏడాది కాలంలో పదవి విరమణ చేసిన 10 వేల మందికి రిటైర్డ్ బెనిఫిట్స్ ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం వేసిన మంత్రుల కమిటీ, అధికారుల కమిటీ ఉద్యోగుల కోసం పనిచేయడం లేదని ఆరోపించారు. త్వరలో తమ కమిటీ అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులతో సమావేశమై ఉద్యోగుల డిమాండ్లపై ప్రభుత్వంపై వత్తిడీ తీసుకువస్తామని వారు హెచ్చరించారు.

సమాచార కమిషనర్ల నియామకాలలో సామజిక ఉద్యమకారుల స్థానమేది : వంశి కృష్ణ

హైదరాబాద్ మే 19 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమాచార కమిషనర్ల నియామకాల్లో ఉదయ్యకారులకు స్థానం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్త చేసారు. రాష్ట్ర ప్రధాన సమాచార కమీషనర్లను ఇటీవల నియమించిన ప్రభుత్వం అందులో ఒక్క సామజిక ఉద్యమకారులను కానీ, ఒక బీసీకి గాని ఇవ్వకపోవడం బాధాకరమని జూనియర్ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జక్కుల వంశీ కృష్ణ, కోలా జనార్దన్ అన్నారు. ఇక ముందు నియమించే రెండు పోస్టులలోనైనా సామజిక ఉదయ్యకారులకు, బీసీలకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేసారు.

పాసు బుక్కులు ఇవ్వాలని ప్రజావాణిలో ఫిర్యాదు..

దుండిగల్, మే 19, ప్రభాతవార్త

దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ ఆధ్వర్యంలో బౌరంపేట్ 166 సర్వే నెంబర్ లావణ్య పట్టా భూమిని భూ భారతి ఆన్‌లైన్‌లో చేర్చి పాసు బుక్కులు ఇవ్వాలని సోమవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ బీజేపీ అధ్యక్షులు ఆకుల సతీష్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ప్రజావాణిలో పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా నిధులు మా నీళ్లు మా భూములు మాకే అని పోరాడి సాధించుకున్న తెలంగాణలో తెలంగాణ వచ్చినం కనే మా బౌరంపేట్ 166 సర్వే నెంబర్ రైతు లావణ్య పట్టా భూమి తెలంగాణ రాక ముందు 2014 వరకు రైతులకు హక్కులు ఉండి తరువాత 2015 రైతుల హక్కులు తొలగించడం చాలా బాధాకరమని అన్నారు. నాడు అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ పార్టీ నాయకుల సొంత లాభం కోసం రైతులకు అన్యాయం చేయడం జరిగిందన్నారు. గత పదేళ్లుగా అధికార పార్టీ నాయకుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినాము. ధరణిలో చేర్చి లావణ్య పట్టా పాసుబుక్కుల వస్తే రైతు బంధు, రైతు రుణాలు, కనీసం రైతు చనిపోతే రైతు భీమా అయిన వస్తుందని ఎన్నో ఆశలతో చూశాము. ఎప్పుడు వెళ్లిన వారం, పది రోజుల్లో పని అయిపోతుందని చెప్పి కాలయాపన చేసి మాకు అన్యాయం చేశారని అధికారుల వద్ద రైతులు తీవ్ర మనోవేదన చెందారు. అనంతరం అధికారులు స్పందిస్తూ మీ మండలంలో మీ గ్రామం రెవిన్యూ

ప్రజావాణిలో పిర్యాదు చేస్తున్న బిజెపి శ్రేణులు, రైతులు

సదస్సులు ఏర్పాటు చేస్తామని, అందులో ధరణిలో మిస్సింగ్ కింద అప్లై చేసుకునే అవకాశం ఉందని, మీ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని తెలియజేశారు. తదనంతరం బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం మారడం పథకాలు మారడం ధరణి తీసేసి భూ భారతి ఏర్పాటు చేయడం ఎంత వరకు రైతులకు ప్రయోజనం ఉంటుందో చూడాలన్నారు. దీని వలన ఇప్పుడైనా మా రైతుల కష్టాలు తీరుతాయని ఆశిస్తున్నామన్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు డి ప్రభాకర్ రెడ్డి, అరుణ్ రావ్, శ్రీనివాస్ రెడ్డి, రాము, ఎన్ శ్రీపాల్ రెడ్డి, రైతులు వై శ్రీనివాస్ రెడ్డి, తలారి రాము, ఎం జీతయ్య, బాలాగారి బలరాం, కొమ్ము వీరయ్య, సిహెచ్ జీతయ్య, దుర్గేష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో ఉత్తమ గ్రంథాలకు సారస్వత పరిషత్తు పురస్కారాలు : కార్యదర్శి డా. చెన్నయ్య

నాంపల్లి, మే 19 ప్రభాతవార్త : అనేక సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రస్థాయిలో తెలంగాణకు చెందిన వారికి వివిధ ప్రక్రియల్లో రచయితలకు తెలంగాణ సారస్వత పరిషత్తు ఉత్తమ గ్రంథ పురస్కారాలు అందిస్తున్నట్లు, ఇందులో భాగంగా 2025 సంవత్సరానికిగాను ఆయా పురస్కారాలను పరిషత్తు కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య సోమవారం ప్రకటించారు. ఈ సంవత్సరం అత్యధికంగా వనచకవితలలో 48 గ్రంథాలు పోటికీ వచ్చాయని, పోటీకి వచ్చిన పుస్తకాలను ఒక్కోనప్రక్రియలో ముగ్గురు న్యాయనిర్ణేతలకు పంపి పురస్కారాలకు రచయితలను ఎంపికచేసినట్లు వివరించారు. త్వరలో హైదరాబాద్‌లో జరిగే ప్రత్యేక ఉత్సవంలో పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన ప్రముఖ అతిథుల చేతులమీదుగా ఈ పురస్కారాలు ప్రదానం చేస్తామని, పురస్కారం కింద ఒక్కొక్కరికి 20వేల రూపాయల నగదు, జ్ఞాపిక, ప్రశంసాపత్రంతో ఘనంగా సత్కరిస్తామని డా. జె.చెన్నయ్య తెలిపారు. పురస్కార వివరాలు తెలుపుతూ పద్య/గేయ కవిత్వంలో డా. కాంచనపల్లి గోవర్ధనరాజు రచించిన నిరుడు కురిసిన నిప్పు-బల్మూరి కొండలరాయుడు గ్రంథం; వచన కవిత్వంలో ఉదారి నారాయణ రచించిన మళ్లీ మనిషిలోకి కవితా సంపుటి పురస్కారాలకు ఎంపికయ్యాయన్నారు. నవలా విభాగంలో డా. కాలువ మల్లయ్య రచించిన గువ్వలచెన్నా నవల; సాహిత్య విమర్శలో డా. సంగిశెట్టి శ్రీనివాస్ రచించిన సవారు ముస్లిం వ్యాసాలు; కథాప్రక్రియలో రామాచంద్రమౌళి రచించిన నిర్వాణ కథల సంపుటి; ఇతర ప్రక్రియల విభాగంలో డా. సంగనభట్ల నరసయ్య రచించిన కోటిలింగాల తెలంగాణ ప్రాచీన చారిత్రక వ్యాసాలు గ్రంథానికి, బాలసాహిత్యంలో డా. అమరవాది నీరజ రచించిన ఏడురంగుల జెండా పుస్తకం పురస్కారాలకు ఎంపికయ్యాయని పేర్కొన్నారు. ప్రముఖ సాహితీవేత్తలు డా. ఎన్. ఆర్.వెంకటేశం, ఎలనాగ, రంగరాజు పద్మజ, రూప్‌కుమార్ డబ్బీకార్‌లకు వరిష్ట పురస్కారాలు ఆందజేస్తామని చెన్నయ్య విశదీకరించారు.

31న జలవిహార్‌లో టిజెఎఫ్ రజతోత్సవాలు

-తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులు అల్లం నారాయణ

హైదరాబాద్, మే 19,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం నిర్వహించిన చారిత్రాత్మక పాత్రను తెలియజేయడం కోసం మే 31 న టీజే ఎఫ్ రజతోత్సవాలను నిర్వహిస్తున్నామని మీడియా అకాడమీ మాజీ చైర్మన్, ఫోరం అధ్యక్షులు అల్లం నారాయణ చెప్పారు. ఈమేరకు సోమవారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో మే 31న జలవిహార్ లో నిర్వహించే టీజేఎఫ్ రజతోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా అల్లం నారాయణ మాట్లాడుతూ 2001 మే 31న ప్రారంభమైన తెలంగాణ జర్నలిస్టుల ఫోరమ్ తెలంగాణ రాష్ట్రం సాధించేంత వరకు, 2014 దాకా ఎన్నో సందర్భాల్లో క్రియాశీలక పాత్ర పోషించింద వివిధ ప్రజా సంఘాలను, రాజకీయ పార్టీలను, విద్యార్థులను ఒకే వేదిక మీదకు తీసుకు వచ్చి తెలంగాణ ఉద్యమంలో టీజే ఎఫ్ కీలకపాత్ర పోషించింది ఆన్నారు. తెలంగాణ జర్నలిస్టుల ఫోరమ్ చేసిన ఉద్యమం మిగతా ఉద్యమాలకు ఒక దిక్సూచి లాంటిదని టీజేఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి క్రాంతి

పోస్టర్ ఆవిష్కరిస్తున్న అల్లం నారాయణ, క్రాంతికిరణ్, మారుతీసాగర్ తదితరులు

కిరణ్ అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్, ఎ. రమణ కుమార్, పి.శశికాంత్, ఎం.వి.రమణ, కోశాధికారి పి.యోగానంద్, జాయింట్ సెక్రటరి యార నవీన్ కుమార్, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యుడు అవ్వారి భాస్కర్, టీయూడబ్ల్యూ జే హైదరాబాద్ నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు రాకేష్ రెడ్డి, సోమేశ్వర్, కోశాధికారి బాబు రావు, కళ్యాణ్ చక్రవర్తి, చిన్న పత్రికల సంగం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి ఆగస్టీన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బక్రీద్‌కు ఆవు మాంసంను అమ్మవద్దు

- నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి

సమావేశంలో పాల్గొన్న ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి తదితరులు.

నార్సింగి, మే 19 ప్రభాతవార్త : బక్రీద్ పర్వదినం సందర్భంగా నార్సింగి పరిధిలో ఆవు మాంసంను అమ్మవద్దని ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం నార్సింగి మార్కెట్ కమిటీ కార్యాలయంలో ముస్లింలకు అవగాహన సమావేశంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి మాట్లాడుతూ వచ్చే బక్రీద్ పర్వదినం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. మన మతాన్ని, సంస్కృతిని మనం పాటిస్తూనే ఇతరుల మతాలను గౌరవిస్తేనే సోదర సౌభాతృత్వం పెరుగుతుందన్నారు. ఆవులను ఓ వర్గం ప్రజలు పూజిస్తారు కావున బక్రీద్ సందర్భంగా నార్సింగిలో ఆవులను అమ్మడం, కొనడం, ఆటి మాంసంను విక్రయించడంను నేరంగా పరిగణిస్తామన్నారు. చట్టానికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని, శాంతి సౌభాతృత్వాలు పరిడవిల్లేలా నడుచుకోవాలని ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణుగౌడ్, వైస్ ఛైర్మన్, డైరెక్టర్లు ఏర్పుల కుమార్, తలారి ప్రేమ్ కుమార్, ధర్మపురి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

చిక్కడపల్లి పోలీసుసబ్ డివిజన్ ఎసిపిగా సిహెచ్.శ్రీకాంత్

చిక్కడపల్లి, మే 19 ప్రభాతవార్త: చిక్కడపల్లి పోలీసుసబ్ డివిజన్ ఏసీపీగా సిహెచ్.శ్రీకాంత్‌ను నియమిస్తూ రాష్ట్ర డిజీపీ సోమవారం సాయంత్రం ఉత్తర్వులను జారీ చేశారు. ఇప్పటి వరకు ఏసీపీగా బాధ్యతలను నిర్వహిస్తున్న ఎల్.రమేశ్‌కుమార్‌ను డీజీపీ కార్యాలయానికి రిపోర్టు చేయాలని డీజీపీ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా 'ప్రభాతవార్త'తో శ్రీకాంత్ మాట్లాడారు. శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. బాధితులకు ఎలాంటి సమస్య ఉన్నా సత్వరమే పరిష్కరించడానికి శాయాశక్తులా ప్రయత్నిస్తానన్నారు. ఎటువంటి సమస్యలున్నా వాటి పరిష్కారం కోసం నేరుగా కలువవచ్చని, ఫ్రెండ్లీ పోలీసింగ్ వాతావరణాన్ని గాంధీనగర్ పోలీసుసబ్ డివిజన్ పరిధిలోని దోమలగూడ, గాంధీనగర్, లేక్ పోలీ సుస్టేషన్‌ల పరిధిలో మరింత ధృడం చేస్తానన్నారు.ఈ రకంగా ప్రజలందరి సహకారంతో శాంతిభద్రతల పరిరక్షణలో మరింత మెరుగ్గా పనిచేస్తానన్నారు. చిక్కడపల్లి డివిజన్ పరిధిలోని ముషీరాబాద్, చిక్కడపల్లి పోలీసుస్టేషన్ పరిధిలో ప్రజల సహకారంతో శాంతిభద్రతల పరిరక్షణకు కృషిచేస్తానని అన్నారు.

ప్రజల ఇబ్బందులపై అధికారులు వేగంగా స్పందించాలి

- బిఆర్ఎస్ మణికొండ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ

మణికొండలోని అల్కాపూర్ టౌన్‌షిప్‌లో పర్యటిస్తున్న బిఆర్ఎస్ నాయకుల దృశ్యం

నార్సింగి, మే 19 ప్రభాతవార్త : ప్రజల ఇబ్బందులపై అధికారులు వేగంగా స్పందించాలని మణికొండ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ పేర్కొన్నారు. సోమవారం మణికొండలోని అల్కాపూరి టౌన్‌షిప్‌లో బిఆర్ఎస్ నాయకులు గుడ్‌మార్నింగ్ మణికొండ కార్యక్రమాన్ని నిర్వహించారు. మంచినీటి సరఫరాను పెంచాలని, ఎస్టీపీల ద్వారా మురుగునీటిని శుద్ధి చేసి నాలాల్లో వదులాలని, నిర్మాణ వ్యర్థాలను రోడ్లపై వేసే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని, త్వరగా వాటిని తొలగించాలని, గోతులమయమైన రోడ్లను బాగు చేయించాలని స్థానికులు బిఆర్ఎస్ నాయకుల దృష్టికి తీసుకు వచ్చారు. అనంతరం బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల పాలన ముగిసిన తరువాత అధికారులు జవాబుదారి తనంతో పని చేయడం లేదన్నారు. ప్రజలు ఏ సమస్యను మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకు వచ్చినా వేగంగా స్పందించాలని కోరారు. మంచినీటికి మణికొండ వాసులు అల్లాడిపోతున్నారని, ట్యాంకర్లపై ఆధారపడుతున్నారన్నారు. మురుగు నీటిని చెరువుల్లో కాకుండా ప్రత్యేక లైన్ ద్వారా మూసీలోకి వదులాలని పేర్కొన్నారు. ఒకే ప్రాంతంలో ఉన్న ఆస్థులకు ఒకే రకమైన రిజిస్ట్రేషన్ ఫీజులు వసూలు చేయకుండా, ఇష్టానుసారంగా వసూలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. భూగర్భ నీటి మట్టం పెరిగేలా ప్రతీ ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకునేలా అధికారులు చొరవ తీసుకోవాలని పేర్కొన్నారు. అల్కాపూర్ టౌన్‌షిప్ నుంచి నార్సింగి మిలిటరీ రోడ్డు వేసేలా అధికారులు ప్రయత్నించాలన్నారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నరేందర్, ఉపేంద్రనాథ్‌రెడ్డి, కిరణ్, రాజేంద్ర్ప్రసాద్, ఆరిఫ్, సుమ నళిని, బాలాజి, రమణమూర్తి పాల్గొన్నారు.

డాక్టర్ ప్రతాపరెడ్డి పార్థివదేహానికి ఎమ్మెల్యే నివాళి

కెపిహెచ్బి కాలనీ, మే 19, ప్రభాతవార్త

కూకట్పల్లి పీపుల్స్ హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ ప్రతాపరెడ్డి పార్థివ దేహానికి కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సోమవారం సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రతాపరెడ్డితో ఉన్న అనుబంధాన్ని మాధవరం కృష్ణారావు గుర్తు చేసుకుంటూ పీపుల్స్ హాస్పిటల్ ద్వారా కూకట్పల్లి ప్రజలకు వైద్య సేవలు అందించడం ద్వారా ఎంతో సేవ చేశారని అన్నారు.

అన్నమార్యుల సంకీర్తన లేకుండా కచేరీలకు ముగింపులేదు : డా. శేషుబాబు

రవీంద్రభారతి, మే 19 ప్రభాతవార్త : శ్రీ అన్నమాచార్యుల సంకీర్తన ఒక్కటైనా లేకుండా సంగీత కచేరీల ప్రదర్శనలకు ముగింపు ఇవ్వమని సుప్రసిద్ధ శాస్త్రీయ కూచిపూడి నాట్యగురువు యక్షకంఠీరవ డా. పసుమర్తి శేషుబాబు అన్నారు. సంగీతం లేనిదే నాట్యంలేదు, నాట్యం లేనిదే సంగీతమూ లేదని, రెంటిలోనూ పంచజాతులున్నాయన్నారు. శ్రీ తాళ్లపాక అన్నమయ్య 617వ జయంతిని పురస్కరించుకొని ప్రముఖ సాంస్కృతిక సంస్థ భారత్ ఆర్ట్స్ అకాడమీ రవీంద్రభారతి ప్రధాన మందిరంలో 14గంటలపాటు ఏకధాటిన నిర్విరామంగా అన్నమయ్యకు ప్రతిష్టాత్మకంగా సంగీత నృత్యనీరాజనం కన్నులపండువగా నిర్వహించడం శ్లాఘనీయమని నిర్వాహకురాలు, సంస్థ అధ్యక్షురాలు లయన్ లలితారావు, బృందాన్ని, నాట్యగురువులను, కళాకారుల తల్లిదండ్రులను అభినందించారు. సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ అధ్యక్షోపన్యాసంలో భారత్ ఆర్ట్స్ భారతీయ సంప్రదాయాన్ని, భారతీయతను నేటి సమాజానికి అందించడం హర్షదాయకమన్నారు. నాట్యం సమాహార కళని, భగవత్ సాక్షాత్కారానికి సంగీతం, నాట్యం రెండూ ప్రధానమేనని, నృత్యగురువులు మన సంప్రదాయాన్ని శాస్త్రీయతను కొనసాగించాలని కోరారు. అన్నమయ్యలో అమ్మ, అన్న, అయ్య ఉన్నారని, సమస్త చరాచర జీవకోటికి దైవమైన శ్రీవేంకటేశ్వరస్వామిని ఆరాధించిన అక్షర అవధూత,

గురువు శేషుబాబును సత్కరిస్తున్న దైవజ్ఞశర్మ, వనజ ఉదయ్, లలితారావు, అశోక్ తదితర అతిథులు

మూర్తీభవించిన భక్తాగ్రేసరుడు శ్రీ తాళ్లపాక అన్నమార్యులకు 617వ జయంతికి సంగీత నృత్యనీరాజనం కళాకారులచే సమర్పించడం అద్వితీయమని కొనియాడారు. చివరిగా ముఖ్యఅతిథి డా. పసుమర్తి శేషుబాబు విశిష్ట అతిథులు దైవజ్ఞశర్మ, డా. వనజ ఉదయ్, డా. అశోక్, లయన్ లలితారావు తదితరులతో కలిసి సంగీత నృత్యగురువులను ఘనంగా సన్మానించారు. వందలాదిమంది చిన్నారి నృత్యకళాకారుల అన్నమయ్య సంగీత నృత్యనీరాజనంతో ఆధ్యాత్మికశోభ వెల్లివిరిసి ఆహుతులను భక్తిమార్గంలో పయనింపజేసింది.

అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్‌లైట్ మెమోరియల్ దినోత్సవం

అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్‌లైట్ మెమోరియల్ దినోత్సవం సందర్భంగా కొవొత్తులతో ర్యాలీ నిర్వహించిన దృశ్యం

చిక్కడపల్లి, మే 19 ప్రభాతవార్త:

వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.వి.నిరంజన్‌రెడ్డి, ఎస్. మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్క్‌లో అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్‌లైట్ మెమోరియల్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కొవొత్తులతో ర్యాలీ నిర్వహించింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ ఎయిడ్స్ శాఖ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో ఎయిడ్స్‌కు గురైన వారి జ్ఞాపకాలను స్మరించుకున్నారు. ఎయిడ్స్ పట్ల అవగాహన, నివారణ ప్రయత్నాలకు సమాజం సమిష్టి నిబద్ధతను పునరుద్ఘాటించింది. ఈ కార్యక్రమంలో కోశాధికారి దశరథ్, ఉపాధ్యక్షుడు కళ్యాణ్‌నాయక్, కోట రమేశ్ తదితరులు పాల్గొన్నారు. హెచ్ఐవి, ఎయిడ్స్‌పై జరిగే పోరాటంలో నిరంతర విద్య, సానుభూతి ప్రాముఖ్యతను కనబర్చాలన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులు పూర్తి చేయాలి : ఎమ్మెల్యే మురాగోపాల్

పనులను పరిశీలిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, మే 19 ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజకవర్గంలోని అడిక్‌మెట్ డివిజన్‌లోని వివిధ ప్రాంతాలలో నాలా స్లాబ్ పనులను వేగవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే ముఠాగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాలు పడేలోపు ఈ పనులను పూర్తి చేయాలని అన్నారు. సోమవారం డివిజన్‌లోని ఆనంద్ నర్సింగ్ హోమ్ ఎదురుగా నాలా స్లాప్ వర్కు పనులను బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహాతో కలిసి పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయక కార్యదర్శి సురేందర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్యాంసుందర్ చిట్టి, మాధవ్, రవి యాదవ్, సత్యనారాయణ, బ్రహ్మం అబ్బు బాయ్, వి ఎస్ రావు, విక్కీ, మేడి సత్యనారాయణ, లక్ష్మీపతి, మహమ్మద్, సుబ్బారావు, ధర్మ, యూనిస్, జి హెచ్ ఎం సి డి ఈ సన్నీ, ఏఈ విశేష్ తదితరులు పాల్గొన్నారు. ..

హోప్ ఆఫ్ హంగర్ సంస్థ సేవలు అభినందనీయం...

నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న కార్పొరే

ఉద్యోగులకు అవార్డులు అందిస్తున్న దృశ్యం

ప్రతిభ చూపిన ఉద్యోగులకు ప్రగతి చక్ర అవార్డులు

హుస్నాబాద్ రూరల్, మే 19, ప్రభాతవార్త : హుస్నాబాద్ బస్‌డిపోలో ఏప్రిల్‌లో ఉత్తమ ప్రతిభ చూపిన ఉద్యోగులకు ప్రగతి చక్ర అవార్డులతో పాటు నగదు పురస్కారాలను సోమవారం రోజున డిపో కార్యాలయంలో అందించినట్లు డిపో మెకానికల్ సూపరిండెంట్ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ మల్లులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుస్నాబాద్ డిపోకు చెందిన ఉద్యోగులు విధినిర్వహణలో బెస్ట్ ఇపికె , కెఎంపిల్ సాధించినందుకు వారిని గుర్తించి ప్రోత్సహించేందుకు సంస్థ ద్వార ఈ అవార్డులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. అవార్డులు తీసుకున్న ఉద్యోగులకు ఆదర్శంగా తీసుకుని మిగతా ఉద్యోగులు కూడా కష్టపడి పని చేస్తూ డిపో అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎడిసి యాదగిరితో పాటు తదితరులు ఉన్నారు.

కాల్వల నిర్మాణానికి రైతులు సహకరించాలి : ఆర్డీవో

మాట్లాడుతున్న ఆర్డీవో రాంమూర్తి

హుస్నాబాద్ రూరల్, మే 19, ప్రభాతవార్త : గౌరవెల్లి ప్రాజెక్టు నుండి గ్రామాలకు సాగునీటిని పంపిచేందుకు చేస్తున్న భూ సర్వేతో పాటు కాల్వల నిర్మాణానికి ప్రతీ రైతు సహకరించాలని హుస్నాబాద్ ఆర్డీవో రాంమూర్తి అన్నారు. సోమవారం పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్‌లో గౌరవెల్లి ఎడమ కాల్వ నిర్మాణం కోహెడ మండలంలోని నారాయణాపూర్, నకిరెకొమ్ముల, వింజపల్లి, సముద్రాల గ్రామాలలో ముంపుకు గురవుతున్న రైతుల భూముల విస్తీర్ణం, రైతుల పేర్లు, నివాస గృహాలు, పశువుల కొట్టాలు, చెట్లు, పైప్‌లైన్లు, మిస్సయినవారి వివరాలను ఇవ్వాలని నోటీసులు అందించి సమాచారాన్ని సేకరించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకుని రాబోయే రోజుల్లో కెనాల్ పూర్తయిన తర్వాత వారికి కలిగే లాభాలను గురించి వివరించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ డిఈ రేష్మ, ఏఈ శ్రీనాథ్, డిప్యూటి తహసీల్దార్ అరవింద్, సీనియర్ సహాయకులు ఆకుల రాములు, గిర్దావర్ బూడిద రాములు పాల్గొన్నారు.

విరమణ పదవికే.. ప్రజా సేవకు కాదు

పదవి విరమణ పొందిన అధికారిని సత్కరిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

అక్కన్నపేట, మే 19, ప్రభాతవార్త : విరమణ అనేది పదవులకే కానీ ప్రజాసేవకు కాదు అని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. సోమవారం మండలంలోని రామవరం గ్రామంలో అదే గ్రామానికి చెందిన ఎడబోయిన జైపాల్‌రెడ్డి తెలంగాణ వైద్య సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థలో ఇగ్జిక్యూటీవ్ ఇంజనీర్‌గా విదులు నిర్వహించి పదవి విరమణ పొందగా వారిని గ్రామ బిఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలపడంతో పాటు శాలువాతో సత్కరించారు. ఆయన ప్రభుత్వ శాఖలలో రాష్ట్ర అభివృద్ధికి చేసిన సేవలను గుర్తు చేశారు .ఇలాంటి వ్యక్తి వారి గ్రామంలో ఉండడం సంతోషంగా ఉందన్నారు. పదవి విరమణ కేవలం ఆయన పదవికే కానీ ప్రజా సేవకు కాదని కొనియాడారు. సత్కరించిన వారిలో గ్రామ తాజా మాజీ ఎంపిటిసి లింగాల శ్రీనివాస్ , బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఎడబోయిన మధుసూధన్‌రెడ్డి, నాయకులు ప్రతాప్‌రెడ్డి, వీరస్వామి, గంగాధర్, నరసింహారెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, రాజేందర్, ప్రసాద్, యాదగిరితో పాటు ఉన్నారు.

ఏసిపిని కలిసిన ఎన్‌హెచ్ఆర్‌సి సభ్యులు

ఏసిపిని సత్కరిస్తున్న సభ్యులు

హుస్నాబాద్ టౌన్, మే 19, ప్రభాతవార్త : హుస్నాబాద్ డివిజన్ నూతన ఏసిపిగా ఇటీవల బాద్యతలు స్వీకరించిన ఎస్.సదానందంను సోమవారం ఏసిపి కార్యాలయంలో సిద్దిపేట జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ప్రాంతంలో జరిగే కొన్ని అక్రమాలను గురించి ఆయనకు వివరించి కఠినంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ఏసిపిని కలిసిన వారిలో నేషనల్ హ్యూమన్‌రైట్స్ జిల్లా అధ్యక్షులు భూశంకరాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దల రమేష్, గౌరవ సలహాదారులు లింగాల సాయన్న, జిల్లా ఉపాధ్యక్షులు పోలోజు రవిందర్, లీగల్ అడ్వైజర్ తిరుపతి, సభ్యులు వెంకటేశ్వరస్వామి, లక్ష్మణ్, వెంకటరమణ, సంపత్, ఆరె కిషోర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

గజ్వేల్‌లో లయన్స్ క్లబ్ సాధారణ సమావేశం

గజ్వేల్ టౌన్, మే 19(ప్రభాతవార్త): లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో సోమవారం గజ్వేల్ పట్టణంలో సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్, లయన్ దుర్గాప్రసాద్, లయన్ రాంఫనిధర్‌రావు, లయన్ పరమేశ్వరచారిలు హాజరై మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, సేవకు ప్రతిరూపం లయన్స్ క్లబ్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షుడు మల్లేశంగౌడ్, లయన్ నంగునూరి సత్యనారాయణ, లయన్ నేతి శ్రీనివాస్, దొంతుల సత్యనారాయణ, గుడాల రాధాకృష్ణ, డాక్టర్ కుమారస్వామి, సంతోష్, ఎల్లం రాజు, సంతోష్, సభ్యులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ సమావేశంలో పాల్గొన్న సభ్యులు

వైభవంగా వేణుగోపాలస్వామి రథోత్సవం

రథోత్సవం దృశ్యం(ఇన్‌సెట్‌లో రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి)



మాట్లాడుతున్న ఎంపిలు ఈటల రాజేందర్, రఘునందన్‌రావు

వర్గల్, మే 19 (ప్రభాతవార్త): మండల కేంద్రంలోని శ్రీరుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించడం జరిగింది. రథోత్సవంలో వర్గల్‌తో పాటు మండల పరిధిలోని గ్రామాల నుండి పెద్దసంఖ్యలో భక్తులు, హనుమాన్ స్వాములు పాల్గొని స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక పరిమళాలు విరజిమ్ముతున్న వర్గల్ క్షేత్రాలు

ఎంపిలు ఈటల రాజేందర్, రఘునందన్‌రావు

వర్గల్, మే 19 (ప్రభాతవార్త): వర్గల్ క్షేత్రాలు ఆధ్యాత్మిక పరిమళాలు విరజిమ్ముతున్నట్లు ఎంపి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. సోమవారం వర్గల్‌లోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయం, శ్రీ విద్యాధరి క్షేత్రాలను ఎంపి మాధవనేని రఘునందన్‌రావు, బిజెపి జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్‌తో కలిసి దర్శించుకోవడంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురాతన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతమని స్పష్టం చేశారు.

ఎంతో మహత్యం కలిగిన పుణ్య క్షేత్రాలకు వర్గల్ కొలువుదీరిందని చెప్పారు. అలాగే వర్గల్ శ్రీవిద్యాధరి క్షేత్రంతో 30 ఏళ్లుగా తనకు ఎంతో అనుబంధం ఉందని, శంభుగిరి కొండలపై కొలువుదీరిన శ్రీవిద్యాధరి అమ్మవారు లక్షలాది మంది భక్తుల కొంగు బంగారంగా నిలుస్తోందని పేర్కొన్నారు. బాసర పుణ్యక్షేత్రం తరహాలో రూపుదిద్దుకుంటున్న ఈ క్షేత్రం లక్షలాది మంది చిన్నారులకు జ్ఞానాన్ని ప్రసాదిస్తూ, అక్షరాలు నేర్పిస్తూ గొప్పగా విలసిల్లాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా చిన్నారులకు ఓనమాలు నేర్పిస్తూ జ్ఞానవంతులుగా తీర్చిదిద్ది చక్కటి విద్యను ప్రసాదిస్తున్న శ్రీవిద్యాధరి ఆలయం అనతికాలంలోనే గొప్ప పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధికెక్కిందని చెప్పారు.

లక్షలాది మంది భక్తుల కొంగు బంగారంగా విలసిల్లుతున్న ఈ ఆలయం తెలంగాణ జిల్లాల్లో సుప్రసిద్ధ కోవెలగా నిలుస్తుండడంతో బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి కృషి వెలకట్టలేనిదని వివరించారు. కాగా మొదటగా ఎంపిలు ఈటల రాజేందర్, రఘునందన్‌రావులకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలకడంతో పాటు శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో వర్గల్ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, మాజీ అధ్యక్షుడు టేకులపల్లి బాల్‌రెడ్డి, నందన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఎంఈఓ వెంకటరాములుకు వినతిపత్రం అందజేస్తున్న పిఆర్‌టియు నేతలు

ఉపాధ్యాయ శిక్షణలో సరైన వసతులు కల్పించాలి

-పిఆర్‌టియు మండల అధ్యక్షుడు రేబల్లి శ్రీనివాసరావు

మర్కుక్, మే 19 (ప్రభాతవార్త): వేసవికాలం దృష్ట్యా ఉపాధ్యాయ శిక్షణలో సరైన వసతులు కల్పించాలని పిఆర్‌టియు మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రేబల్లి శ్రీనివాసరావు, కుమార్‌లు కోరారు. మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నుండి ఐదు రోజులు నిర్వహించే ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమంలో కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా త్రాగునీరు, భోజన వసతి, శిక్షణకు అనువైన తరగతి సదుపాయాలు కల్పించాలని కోరుతూ ఎంఈఓ వెంకటరాములుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విపరీతమైన ఎండలకారణంగా శిక్షణలో ఉపాధ్యాయులందరూ మమేకమ య్యేటట్టు భౌతిక వసతులు అయిన ఫ్యాన్‌లు, తాగునీరు, రుచికరమైన భోజనం తప్పనిసరిగా అందించాలని తెలిపారు. శిక్షణలో గెస్ట్ లెక్చర్స్‌లో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ మైత్రి, స్నేహ అల్వాల్ వారి సహకారంతో ఒకరోజు ఉపాధ్యాయులందరికీ స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు నిర్వహించడానికి పిఆర్‌టియు పక్షాన ముందుకు వచ్చినట్లు తెలిపారు. ఐదు రోజుల శిక్షణలో ఉపాధ్యాయులు అందరూ మమేకమై ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు నారెడ్డి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీధర్, జిల్లా కార్యదర్శి బాలకిషన్, సీనియర్ నాయకులు రమణారావు, భూపతిరెడ్డి, సిఆర్‌పిలు నాయక్, అంజలి పాల్గొన్నారు.

గుండెపోటుతో కాంగ్రెస్ నేత మృతి

చౌటకూరు, మే 19, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఉప్పరిగూడెం గ్రామ కాంగ్రెస్ నాయకులు వడ్ల ఆంజనేయులు(47) గుండెపోటుతో మృతి చెందాడు. ఆదివారం రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో సోమవారం తెల్లవారు జాము చాతిలో నొప్పి వస్తోందని ఆంజనేయులు కుటుంబ సభ్య లకు తెలపడంతో వెంటనే ఆసుపత్రికి తరలించే ఏర్పాటు చేస్తుండగానే ఆంజనేయులు కానరాని లోకాలకు చేరిపోయాడు. కాంగ్రెస్ నాయకుడిగా ప్రజలకు సేవలందిస్తూ వస్తున్న ఆంజనేయులకు భార్య పద్మ ఉంది.సోమవారం గ్రామంలో నిర్వహించి అంతిమయాత్రలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నత్తి దశరథ్, నాయకులు కలాలి ఈశ్వర్‌గౌడ్, మాజీసర్పంచ్‌లు శివకుమార్, సుల్తాన్ పూర్, సరాఫ్‌పల్లి గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కన్నీటి వీడ్కోలు పలికారు.

ట్రాక్టర్‌పై నుంచి పడి డ్రైవర్ మృతి

నంగునూర్, మే 19, ప్రభాతవార్త : ట్రాక్టర్ డివైడర్‌ను దాటి ఓ ఇంటి గోడను ఢీకొన్న సంఘటనలో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి పాలమాకుల గ్రామంలో జరిగింది. అదే గ్రామానికి చెందిన సంపంగి రాఘవ(16) రాత్రి వడ్లను ట్రాక్టర్‌లో కొనుగోలు కేంద్రానికి తరలించారు. తిరిగి వస్తున్న క్రమంలో డివైడర్‌ను దాటి మరోపక్క దూసుకెళ్లడంతో రాఘవ రోడ్డుపై పడి అక్కడికక్కడే మృతి చెందారు. దూసుకెళ్లిన ట్రాక్టర్ రోడ్డు పక్కన ఉన్న ఇంటివరండా గోడను ఢీ కొట్టి నిలిచిపోయింది. అ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. విషయం తెలుసుకున్న ఎస్ఐ అసిఫ్,ప్రొబిషనల్ ఎస్ఐ సౌజన్య సంఘటన స్థలానికి చేరుకొని బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సంగారెడ్డి లో నిర్వహించిన తిరంగా ర్యాలీ

సంగారెడ్డిలో తిరంగా ర్యాలీ

సంగారెడ్డి మున్సిపాలిటీ మే 19 ప్రభాతవార్త : పహల్గాంలో ఉగ్రవాదులు దాడిచేసి అమాయకుల ప్రాణాలను పొట్టనబెట్టుకున్నందుకు ప్రతీకారంగా దేశం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన నేపథ్యంలో సైనికులకు సంఘీభావంగా జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సంగారెడ్డిలోని అంబేద్కర్ విగ్రహం నుండి కొత్త బస్టాండ్ ఐబీ వరకు ర్యాలీ నిర్వహించారు. ఎంఎల్‌సి అంజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదేలి రవీందర్, ఎడ్ల రమేష్, రాష్ట్ర నాయకులు రాజేశ్వర రావు దేశ్పాండే జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరావు కులకర్ణి, రాజశేఖర్ రెడ్డి, మాణిక్యరావు, జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాప్ రెడ్డి వెంకట నరసింహారెడ్డి పోచారం రాములు, చంద్రశేఖర్ అసెంబ్లీ కోకన్వీనర్ మల్లేశం, సుభాష్ రెడ్డి ,సంగారెడ్డి పట్టణ అధ్యక్షులు దోమల విజయ్ కుమార్, కసినివాసు ,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు మందుల నాగరాజ్ , మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి మీనా గౌడ్ తేజస్విని పట్టణ మాజీ అధ్యక్షులు ద్వారకా రవి, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, ద్వారకా శివ, అజయ్ కుమార్ తులసి ప్రకాష్ రెడ్డి, నర్సింగ్ , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్ సాయి రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, సంగారెడ్డి జిల్లాలోని వివిధ మండల మరియు పట్టణ డివిజన్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని రక్షించే దిశగా అడుగులు వేయాలి

కాంగ్రెస్ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి

నర్సాపూర్, మే 19 ప్రభాతవార్త : ప్రతి పౌరుడు ప్రజాస్వామ్యాన్ని రక్షించే దిశగా అడుగు వేయాలని పిసిసి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. సోమవారం నర్సాపూర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంవిదాన్ బచావో ప్రజాస్వామ్య పరిరక్షణకు నడుం కడదామని కార్యక్రమంలోభాగంగా రాజ్యాంగాన్ని కాపాడుకుందాం ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందాం అని నినాదంతో సంవి దాన్ బచావో అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, ఊట్ల వరప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసినిరెడ్డి. రాష్ట్ర నాయకులు సోమన్న గారి రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గ ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం రాజ్యాంగంపై జరుగుతున్న దాడులను ఎదుర్కోవడం మన బాధ్యత అని అన్నారు. అంతేగాక ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలను గౌరవించి ప్రజాస్వామ్యాన్ని రక్షించే దిశగా అడుగులు వేయాలని ఆయన సూచించారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంవిధాన్ బచావో కార్యక్రమం విజయవంతంగా జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీనివాస్‌గుప్తా, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేశం, బ్లాక్ అధ్యక్షుడు రిజ్వాన్, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నాయకులు రుస్తుంపేట అశోక్, ఉదయ్ కుమార్, రెడ్డిపల్లి అశోక్ గౌడ్, రాధా కిషన్ గౌడ్, రషీద్, అల్తాఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

మాట్లాడుతున్న ఆవుల రాజిరెడ్డి

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్

హుస్నాబాద్ రూరల్, 19, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని పేదల కోసం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన అందరికి ఇండ్లను మంజూరు చేయాలని సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం రోజున మండలంలోని పందిల్లలో పార్టీ గ్రామసభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో పేదలకు ప్రభుత్వం ఇస్తామని చెప్పిన డబుల్ బెడ్‌రూంలు పదేళ్లు అయినా అందలేదని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇండ్లు వస్తాయని పేదలు వేయికళ్లతో వేచిచూస్తున్నారన్నారు. 2005వ సంవత్సరంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, సిపిఐ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి హయాంలోనే నియోజకవర్గంలో పేదలకు ఇండ్లు దక్కాయని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమ శాఖ మంత్రి, ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ నిరుపేదలకే ఇండ్లు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ఇదివరకే ఎంపికైన లబ్దిదారుల వివరాలను వెంటనే వెల్లడించడంతో పాటు గ్రామ పంచాయతీలు, మండల కార్యాలయాలు, మున్సిపాలిటీలలో నోటీస్ బోర్డులపై అతికించి అనర్హులు ఉంటే ఆ జాబితాల నుండి తొలగించాలన్నారు. అనంతరం పందిల్ల పార్టీ గ్రామశాఖ కార్యదర్శిగా పూదరి రఘుపతి, సహాయ కార్యదర్శిగా మల్లయ్యలను ఎన్నుకోవడంతోపాటు మండలంలోని గాంధీనగర్ గ్రామ కార్యదర్శిగా పొదిల కుమార స్వామి, పొట్లపల్లి కార్యదర్శిగా బాలయ్య, సహాయ కార్యదర్శిగా గడిపె మల్లేశం, వలువోజు వెంకటాద్రిలతో పాటు దేవేంద్రనగర్, జిల్లలగడ్డ, ఉమ్మాపూర్, గ్రామాల కార్యదర్శులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న గడిపె మల్లేష్

వాసవీక్లబ్‌లో సేవలు అందించిన నేతలను సత్కరిస్తున్న దృశ్యం

వాసవీక్లబ్ సేవలు అందించిన నేతలకు సత్కారం

సిద్దిపేట అర్బన్, మే 19, ప్రభాతవార్త : యాదగిరిగుట్ట ఆర్యవైశ్య సత్రంలో వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో సిల్వర్ జూబ్లీ క్లబ్స్ 25 ఏళ్లు నిండిన క్లబ్ పూర్వ అధ్యక్షులు, ప్రస్తుత అధ్యక్షులు అందించిన సేవలకు గానూ వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ, కార్యదర్శి గార్లపాటి శ్రీనివాసులు, కోశాధికారి సుజాతరమేష్ మెమోంటోలు అందించి శాలువాలతో ఘనంగా సత్కారించారు. 25 ఏళ్లు క్లబ్‌లో సేవలు అందించిన సేవలు అందిస్తున్న గంప శ్రీనివాస్, కొర్తివాడ రాజేందర్, కొండ అంజయ్య, గంప కృష్ణమూర్తి,గంధసిరి శ్రీనివాస్, జైన సత్యం, లింగ శ్రీనివాస్, తడకమడ్ల శంకరయ్య,ఇంగు అమర్‌నాథ్, నేతి వేణుకుమార్,మాంకాల నవీన్ కుమార్, పుల్లూరి శ్రీనివాస్,చింత రాజేంద్రప్రసాద్ చకిలం రవి, కుమార్ తదితరులను శాలువాలు,మెమోంటోలతో సత్కారించారు.

మహిళల రక్షణకు పెద్ద పీట : షీటీం

ఉపాధి హామీ కూలీలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

సిద్దిపేట అర్బన్, మే 19, ప్రభాతవార్త : మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుందని షీటీమ్ బృందం ఎఎస్ఐ కిషన్, కానిస్టేబుళ్లు మమత, ప్రవీణ్ అన్నారు. త్రీ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని తడకపల్లిలో సోమవారం సీపీ డాక్టర్ అనురాధ ఆదేశాల మేరకు ఉపాధి హామీ కూలీలు పనిచేస్తున్న ప్రదేశానికి వెళ్లి మహిళ రక్షణ చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సామాజిక రుగ్మతలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళల భద్రతకు షీటీమ్ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందన్నారు. గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. పిల్లల ప్రవర్తనపై నిఘా పెట్టాలన్నారు. సెల్‌ఫోన్ వలన ఎంత మంచి ఉందో అంతే చెడు ఉందన్నారు.మహిళలను ఎవరైనా వేధింపులకు గురిచేసిన అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సీపీ కార్యాలయం షీటీమ్ నంబరు 8712667434కు సమాచారం అందించాలన్నారు.

కొండగట్టుకు పాదయాత్రగా బయల్దేరిన హనుమాన్ స్వాములు

గజ్వేల్, మే 19 (ప్రభాతవార్త): ప్రజ్ఞాపూర్ నుండి కొండగట్టుకు పాదయాత్రగా హనుమాన్ స్వాములు వాషింగ్‌సెంటర్ భాస్కర్, మాదగారి శివ, రొట్టెల కరుణాకర్, రొట్టెల కార్తిక్‌లు బయల్దేరారు. హనుమాన్ స్వాములకు మార్గమధ్యలో అన్న ప్రసాదాలు అందించిన వడ్డేపల్లి ప్రసాద్‌తో పాటు స్వాములకు సేవ చేసిన కడారి అనిల్‌లను ప్రజ్ఞాపూర్ హనుమాన్ భక్త బృందం గురుస్వాములు మెతుకు నర్సింలు, నాగపురి రమేష్, కడారి ఐలయ్య, వడ్డేపల్లి లక్ష్మణ్, పుట్ట కనకయ్య ఆధ్వర్యంలో సన్మానించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

మర్కుక్, మే 19 (ప్రభాతవార్త): మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ దామోదర్ అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఎండాకాలం, పిల్లలకు సెలవులు రావడంతో ఇంటికి తాళం వేసి బంధువుల ఇళ్లకు వెళ్లే వారు చుట్టుపక్కల వారితో పాటు పోలీసులకు సమాచారం ఇచ్చి వెళ్ళాలని, అలాగే వ్యవసాయ బావుల వద్ద విలువైన సామాగ్రి ఉన్నట్లయితే జాగ్రత్తగా పెట్టుకోవాలని తెలిపారు. అలాగే వ్యవసాయ పొలాల వద్ద కూడా సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకున్నట్లయితే దొంగతనాలు అరికట్టేందుకు సులువుగా ఉంటుందన్నారు. మండల ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

చాట్లపల్లిలో ఉచిత వైద్య శిబిరం

జగదేవ్‌పూర్, మే 19 (ప్రభాతవార్త): మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామంలో ఆశ్రయం-హ్యాండ్ ఆఫ్ హోప్ సంస్థ హైదరాబాద్ సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సోమవారం గ్రామానికి చెందిన పాస్టర్ కిష్టఫర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శిబిరంలో ఉచితంగా వైద్యపరీక్షలతోపాటు రక్త పరీక్షలు, బిపి, షుగర్, ఈసిజి, ఎక్స్ రే, కంటి పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంప్ టీం లీడర్ జంగ జయరాజు మాట్లాడుతూ ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ సంస్థ సహకారంతో గ్రామాల్లోని పేదలకు ఆరోగ్య సేవలు అందించాలనే లక్ష్యంతో వైద్య శిబిరాలను ఏర్పాటుచ

పైపు లీకేజీతో వృథాగా పోతున్న నీటిని పరిశీలిస్తున్న భూపాల్‌రెడ్డి

మిషన్ కాకతీయను భ్రష్టుపట్టించిన కాంగ్రెస్

మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

నారాయణఖేడ్, మే 19, ప్రభాతవార్త : మిషన్ కాకతీయను కాంగ్రెస్ పార్టీ భ్రష్టుపట్టించిందని మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. నారాయణ ఖేడ్ మండలం అబ్బేంద గ్రామంలో శుభకార్యానికి వెళుతూ ఆయన గ్రామ సమీపంలో రోడ్డు పక్కన మిషన్ భగీరథ(కెసిఆర్ నీరు) పైపు లీకేజీ జరిగి నీరు వృధాగా పోవడానికి గమనించి స్థానికులను అడగ్గా వారం రోజుల నుండి పైపు లీకేజేయి నీళ్లు వృధాగా పోతున్నాయని తెలిపారు. ఒకవైపు ప్రజలు సాగు, తాగునీటికి ఇబ్బందులుపడుతుంటే ప్రభుత్వం, అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, అధికారులు స్పందించి లీకేజీ అరికట్టి నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

కామ్రేడ్ సుందరయ్యకు సిపిఎం ఘన నివాళులు

కామ్రేడ్ సుందరయ్యను నివాళులర్పిస్తున్న సిసిఎం నాయకులు

సదాశివపేట, మే 19, ప్రభాతవార్త: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు, పీడిత ప్రజల తరపున పోరాడిన ఆదర్శ నేత కామ్రేడ్ సుందరయ్య అని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి.ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం సదాశివపేట పట్టణంలో సిపిఎం కార్యాలయంలో పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు యాదవరెడ్డి, మల్లేశం, వేణుగోపాల్, లక్ష్మన్ పాల్గొన్నారు.

సిబిఎల్ పరిశ్రమలో...

పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని జరుపుకుంటున్న కార్మికులు

చౌటకూరు, మే 19, ప్రభాతవార్త: మండలపరిధిలోని సిబిఎల్ పరిశ్రమలో సోమవారం దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి వేడుకలను సోమవారం కార్మికులు ఘనంగా జరుపుకున్నారు. పరిశ్రమ ఆవరణలో ప్రుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పుచ్చలపల్లి సుందరయ్య చేసిన త్యాగాలను ఈ సందర్భంగా సిబిఎల్ ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి బాగారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ నాగభూషణం గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఆఫీస్ బేరర్స్ నాగభూషణం, మల్లారెడ్డి, విష్ణువర్ధన్‌గౌడ్, కమిటి సభ్యులు ఎం.విఠల్, జి.వెంకటేష్, కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ సెక్రటరీ కె.సురేష్, కార్మికులు పాల్గొన్నారు.

మృతుడి తల్లికి రూ. 5 లక్షల చెక్కు అందచేత

మృతుడి తల్లికి 5లక్షల చెక్కును అందచేస్తున్న 108 అధికారులు

పుల్‌కల్, మే 19, ప్రభాతవార్త: 108 అంబెలెన్స్‌పై ఈఎంటీగా విధులు నిర్వహిస్తూ ఫిబ్రవరి 17న మృతి చెందిన పుల్‌కల్ గ్రామానికి చెందిన బోయిన నవీన్ తల్లి బోయిన అనసూయకు సోమవారం 108 రాష్ట్ర హెడ్ బి.సుధాకర్, హెచ్ఆర్ కిరణ్‌కిషోర్ రూ. 5 లక్షల చెక్కును సోమవారం అందచేశారు. మృతి చెందిన నవీన్‌కు ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థ బాధిత కుటుంబానికి కంపెనీ నుంచి రూ. 5 లక్షలు అందచేసింది.

హత్నూర ఎస్ఐగా శ్రీధర్‌రెడ్డి

హత్నూర మే 19 ప్రభాతవార్త :

హత్నూర నూతన ఎస్ఐగా ఏ. శ్రీధర్ రెడ్డి సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్ఐగా పని చేసిన సుభాష్ సంగారెడ్డి ఎస్పీ ఆఫీసు కు బదిలీ కాగా, వికారాబాద్ లో విధులు నిర్వహిస్తున్న శ్రీధర్ రెడ్డి హత్నూర ఎస్సైగా బదిలీ అయ్యారు.

రోడ్డును పరిశీలించిన పంచాయతీరాజ్ ఆధికారులు

కంది, మే 19, ప్రభాతవార్త: మండల పరిధిలోని చిమ్నాపూర్ నుంచి చిమ్నాపూర్ తండా వరకు సిఆర్ఆర్ నిధులతో నిర్మిస్తున్న రోడ్డును సోమవారం పంచాయితీరాజ్ ఎస్సి జగదీశ్వర్, డీఈ దీపక్‌కుమార్, ఏఈఎస్ శ్రీనివాస్‌రెడ్డి, అరవింద్‌లు పరిశీలించారు.

సిఆర్ఆర్ నిధులతో నిర్మిస్తున్న రోడ్డును పరిశీలిస్తున్న అధికారులు

రైతులకు అండగా ప్రభుత్వం : ఎమ్మెల్యే

నాగల్‌గిద్ద, మే 19,ప్రభాతవార్త: మండల పరిధిలోని కరస్‌గుత్తి గ్రామానికి చెందిన మీరాబాయి రావణ్‌కు చెందిన వ్యవసాయ భూమిలో ఎస్‌టిఎస్ డిసి నిధులతో సోమవారం బోరును డ్రిల్ చేసేందుకు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి భూమి పూజ నిర్వహించి బోరును డ్రిల్ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు నారాయణజాదవ్, సొసైటీ చైర్మన్ శ్రీకాంత్, నాయకులు అనిల్‌పాటిల్, గంగారెడ్డి, రహీమ్, అంబ్రేష్, వ్యవసాయాధికారులు, తండావాసులు పాల్గొన్నారు.

పంప్‌హౌజ్‌లో మోటారును ప్రారంభించిన ఎమ్మెల్యే...

మండల పరిధిలోని గూడూర్ పంప్ హౌజ్‌లో 75 హెచ్‌పి మోటారును సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ పటోళ్ల సంజీవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పంప్ హౌజ్‌ను ఎమ్మెల్యే పరిశీలించగా 2 మోటార్లను పక్కన పడి ఉండటాన్ని గమనించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి 2 మోటార్లను మరమ్మతులు చేయించి వినియోగంలోకి తేవాలని బాధ్యులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ 10 సంవత్సరాల నుంచి మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నాయకులు ఏ ఒక్క రోజు పంప్ హౌజ్‌ను సందర్శించిన దాఖలాలు లేవని ఎద్దేవ చేశారు. కమీషన్‌ల కొరకు బిఆర్ఎస్ నేతలు పాకులాడారని, తక్కువ ధరకు మోటార్లను తెచ్చి ఆ మోటార్లు ఇప్పుడు పనిచేయడం లేదని ఎమ్మెల్యే విమర్శించారు. ప్రజలను కాని, రైతులకు కాని పట్టించుకున్న పాపాన పోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాన ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శ్రీకాంత్, పంప్‌హౌజ్ అధికారులు ఉన్నారు.

ఎస్‌టిఎస్ డిసి నిధులతో రైతు పొలంలో బోరును డ్రిల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి

ఎమ్మెల్యే సునీతరెడ్డి

శివ్వంపేట, మే 19(ప్రభాతవార్త) : తడిసిన ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే సునీతరెడ్డి అన్నారు. సోమవారం శివ్వంపేట కొనుగోలు కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడికాపులు కాస్తున్న కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని తొందరగా వడ్లు కొనుగోలుచేయాలని ఆమె కోరారు. తడిసిన ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, రైతులను ఇబ్బందిపెడితే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆమె హెచ్చరించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, నాయకులు గొర్రె వెంకట్ రెడ్డి, మహేందర్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్ద గల లక్ష్మీ నరసయ్య, బేగరి నర్సయ్య,రైతులు రాజపేట నర్సింలు, కల్లూరి రాజు, కొత్త కుమ్మరి సత్యనారాయణ, ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి హజ్రత్ సయ్యద్ ఉర్సు ఉత్సవాలు

టేక్మాల్, మే 19 ప్రభాతవార్త: ఈ నెల 20వ తేది నుండి హాజ్రాత్ సయ్యద్ బుర్హానుద్దీన్ ఔలియా రహ్మాతుల్లాహి అలై ఉర్సు ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు, ఉమ్మడి మెదక్ జిల్లా మైనారేటి రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎంఏ సలీమ్ తెలిపారు. మంగళవారం సాయంత్రం జామే మస్జీద్ నుండి గ్రామ ప్రతివాడ తిరుగుతూ గంధం ఊరేగింపుగా దర్గా దగ్గర వచ్చి సమర్పిస్తారు. రాత్రి 7 గంటలకు జల్సే అజ్మాతే ఔలియా నాత్యా మహెఫిల్ కార్యక్రము జరుగుతుందన్నారు. ముఖ్య అతిథి హాజ్రాత్ సయ్యద్ షా అహ్మద్ నూరుల్లా హాసిని హుసేని ఖాద్రి (అఖిల భారత జామ్యాతుల్ మషాయఖ్ అధ్యక్షులు) మోలానా హమీద్ రహ్మాని (అధ్యక్షులు ఆఖిల భారత తన్జీమే ఇస్లాహె మాషెర) మోలానా సయ్యద్ లియాఖతుల్లా హుస్సైనీ, మోలానా ఫరూక్ అజీజ్, మోలానా శౌకత్‌రజా, సయ్యద్ ముజీబ్, మోలానా వాజిద్ పాషా ప్రసిద్ధి చెందిన గురువులు వచ్చి సోఫి సిద్ధాంతులను వివరిస్తారు. కార్యక్రమం తర్వాత మోలానా ఉమర్ ఫరూక్ ఆధ్వర్యంలో నాతీయ మహఫిల్ జరుగుతుందన్నారు. బుధవారం 7గంటల నుండి ఆందావత్ (సమోహిక భోజనాలు) దర్గాలో జరుగుతుందన్నారు. రాత్రి మహఫైలే చిరగన్ (దీపారాధన)కు ప్రజలు ఆధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు.

సుందరయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు

సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

నారాయణఖేడ్, మే 19 ప్రభాతవార్త: కమ్యూనిస్టుగా నిరాడంబర జీవితాన్ని గడిపిన మహోన్నతుడు సుందరయ్య అని సిపియం నారాయణఖేడ్ ఏరియా కార్యదర్శి రమేష్ అన్నారు. సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సోమవారం సిపిఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సిపిఎం అగ్రనేత పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో మరిన్ని ప్రజా ఉద్యమాలు నిర్మించడం, ప్రజా సమీకరణలు చేసి ప్రజలను చైతన్యం చేయడమే ఆయనకు అందించే ఘన నివాళని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సంతోష్ గణపతి రవి ఏసు మోహన్ కాన్షిరాం ఉన్నారు.

ముగిసిన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు

దుబ్బాక(అక్బర్‌పేటభూంపల్లి), మే19, ప్రభాతవార్త: హిందూ ధర్మాన్ని కాపాడుకోవాల్సిన అవసరం అందరిపై ఉందని వేద పండితులు మనోహరశర్మ అన్నారు. జంగాపల్లిలో గ్రామంలో నవగ్రహ శివపచాయతన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు మూడురోజులపాటు జరిగాయి. చివరి రోజు సోమవారం విగ్రహప్రతిష్టాపనలతోపాటు పూర్ణాహుతి హోమం,శివపార్వతుల కళ్యాణోత్సవం అంగరవంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మనోహరశర్మ భక్తులకు హిందూ ధర్మం విశిష్టతను వివరించారు. జంగాపల్లిలో పురాతన అలయాన్ని పునరుద్ధరించుకోవడం శుభపరిణామమని తెలిపారు. కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ మన్నన్

రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు : తహసీల్దార్

చిన్నశంకరంపేట, మే 19, ప్రభాతవార్త: ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నిర్వాహకులు రైతులకు ఇబ్బందులు కల్గించోద్దని తహసీల్దార్ మన్నన్ సూచించారు. సోమవారం మండల పరిధి మిర్జాపల్లి, గవ్వలపల్లి, సూరారం తదితర కొనుగోలు కేంద్రాలను సందర్శించి అర్ధరాత్రి కురిసిన వర్షాలకు తడిసిన ధాన్యం బస్తాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వాతవరణ మార్పులతో తగు జాగ్రత్త వహించాలన్నారు. కొనుగోలు కేంద్రానికి రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి రైస్ మిల్లులకు తరలించాలన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలిపారు. ఆయన వెంట రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

సిసి రోడ్డు పనులు ప్రారంభం

సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

చిన్నశంకరంపేట,మే 19,ప్రభాతవార్త: మండల పరిధి మిర్జాపల్లి గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు 10 లక్షల రూపాలయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. నిధులకు సహకరించిన ఎమ్మెల్యే రోహిత్‌రావుకు ప్రత్యేక కృజజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి శ్రీనివాస్‌రెడ్డి, సంజీవులు పాల్గొన్నారు.

రెండేళ్లలో ఆరు జాతీయ, అంతర్జాతీయ రికార్డులు సాధించిన బుడతడు

అభినందించిన కలెక్టర్ వల్లూరు క్రాంతి

పటాన్‌చెరు, మే 19,ప్రభాతవార్త: అతి చిన్న వయసులో ఆరు జాతీయ అంతర్జాతీయ స్థాయి రికార్డులు సాధించిన రుద్రాన్ష్‌ని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అభినందించారు. జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీస్సులు అందించారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరుకు చెందిన అపురూప, సత్యనారాయణరెడ్డి కొడుకు రుద్రాన్ష్‌రెడ్డి. అతి చిన్న వయసులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆరు రికార్డులను సొంతం చేసుకున్నాడు. ఈ బుడతడి కుటుంబం సభ్యులు సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు రుద్రాన్ష్ రెడ్డిని అభినందించారు. శారీరకంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే పిల్లలు విజయాన్ని చేరువవుతారని కలెక్టర్ పేర్కొన్నారు. చదువుతో పాటే చిన్నప్పటి నుంచి ఆటలపై విద్యార్థులకు అవగాహనతోపాటు అవకాశం కల్పిస్తే మంచి క్రీడాకారులుగా ఎదుగుతారని సూచించారు. రుద్రాన్ష్‌రెడ్డి ఇప్పటివరకు 47 నిమిషాల్లో 3.23 కిలోమీటర్ల దూరం ఏకకాలంలో నడిచి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ సొంతంచేసుకున్నాడు. గంట వ్యవధిలో 4.29 కిలోమీటర్లు ఏకకాలంలో నడిచి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ సొంతం చేసుకున్నాడు. ఏప్రిల్ 9వ తేదీన 4.29 కిలోమీటర్ల దూరాన్ని ఏకకాలంలో నడిచినందుకుగాను ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గ్రాండ్ మాస్టర్ టైటిల్‌ని సొంతం చేసుకున్నాడు. అదే సమయం అదే దూరానికి ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కూడా రుద్రాన్ష్‌ను వరించింది. దాంతోపాటు కళామ్స్ వరల్డ్‌రికార్డ్ ఈ బాలుడు చేజిక్కించుకున్నాడు. రికార్డులన్నిటికీ ఆ చిన్నారి తాత నరేందర్‌రెడ్డి ప్రోత్సాహనందించారు. బాలుడిని ప్రతి రోజు ఉదయం సాయంత్రం నడక ప్రాక్టీస్ చేయించి రికార్డులను కైవసం చేసుకునే విధంగా తర్ఫీదు ఇచ్చారు. చిన్ననాటి నుంచే ఆ పిల్లవాడికి నడకపై ఆసక్తి ఉండడంతో తాత మరింత ఊతం అందించారు. దీంతో ఆరు రికార్డులు చేసుకోగలిగాడు. రానున్న రోజుల్లో భారతదేశానికి మంచి క్రీడాకారులను తయారు చేస్తామని కుటుంబ సభ్యులు కలెక్టర్ కి తెలిపారు.

రికార్డుల బుడతడు రుద్రాన్ష్‌ను అభినందిస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

నిలువ నీడ లేదు.. నిల్చునే చోటు లేదు

ఇబ్బందులుపడుతున్న ప్రయాణికులు.. పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

నారాయణఖేడ్, మే 18 ప్రభాతవార్త : పట్టణం లోని ప్రధాన కూడలి అయినా రాజీవ్ చౌరస్తా వద్ద నిత్యం అనేకమంది ప్రయాణికులు ఏదో పనిమీద వస్తుంటారు వెళుతుంటారు. ఖేడ్ ప్రాంతంలోని వారే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర, ప్రాంతాల నుంచి అనేకమంది వస్తుంటారు. నారాయణఖేడ్ ప్రధాన కూడలి రాజీవ్ చౌక్ నుంచి అటు బసవేశ్వర చౌరస్తా, ఇటువైపు పోలీస్‌స్టేషన్ ఎటుచూసినా ప్రయాణికులతో రద్దీ కనబడుతుంది. ఆయా మండలాల ప్రజలు నిత్యం ఈ చౌరస్తా నుంచి హైదరాబాద్, నిజామాబాద్, జహీరాబాద్, బోధన్ తదితర ప్రాంతాలకు వెళుతుంటారు. ఈ కూడలిలో బస్సుల కోసం వచ్చే ప్రయాణీకులకు కనీసం నిల్చునేందుకు బస్‌షెల్టర్ లేక తీవ్ర ఇబ్బందుకు పడుతున్నారు. వృద్ధులు నిలబడలేక దుకాణాలా మెట్లపై నిలబడాల్సిన పరిస్థితి వస్తుంది. బస్సులు రోడ్లపైన ఆపాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రయాణికులు ఎక్కేవరకు బస్సు రోడ్డుపై ఆపడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. రహదారి విస్తరించి బస్సు షెల్టర్ నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు. వచ్చిన బస్సు రోడ్ పక్కన కనీసం ఐదు నిమిషాలు ఆపితే కొంత వెసులుబాటు లభిస్తుందంటున్నారు ప్రయాణికులు. ఏదిఏమైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి బస్టాండ్ నిర్మిస్తే ప్రయాణిలు కష్టాలకు తీర్చినవారవుతారని ప్రజలు అంటున్నారు.

రోడ్డుపైనే బస్సు కోసం నిల్చున్న ప్రయాణీకులు

ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే రూ. 60 లక్షల విరాళం

రామచంద్రాపురం, మే 19, ప్రభాతవార్త: దేవాలయాల నిర్మాణానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి నాటి నుంచి నేటి వరకు సహాయ సహకారాలు అందిస్తూనే వస్తున్నారు. ఇందులో భాగంగా తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని నూతనంగా నిర్మించిన మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ నిర్మాణానికి సహకరించాలని విశ్వ బ్రాహ్మణులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా స్పందించిన ఎమ్మెల్యే రూ. 60 లక్షల విరాళంగా అందించారు. సోమవారం ఆలయంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే జిఎంఆర్‌ను ఆలయ కమిటి బాధ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ వైస్‌చైర్మన్ మల్లారెడ్డి, శ్రీధర్ చారి, సొసైటీ చైర్మన్ బుచ్చిరెడ్డి ఇంద్రారెడ్డి, వెంకటేష్‌చారి, ఆలయ కమిటి బాధ్యులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహావిష్కరణ

-హాజరైన మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ నేతలు

రామచంద్రాపురం, మే 19, ప్రభాతవార్త: తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో సోమవారం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహాన్ని భక్తి శ్రద్ధలతో వేద బ్రాహ్మణులు మంత్రాలు వల్లిస్తుండగా ప్రతిష్టించారు. విగ్రహ ప్రతిష్టకార్యక్రమాలకు మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, ఎమ్మెల్సీ దాసోజీ శ్రవణ్, పటాన్‌చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ కో-ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరబ్రహ్మేంద్రస్వామి తన దివ్య దృష్టితో భవిష్యత్తులో జరిగే సంఘటనలు, ఉదంతాలను ఉదహరించిన గొప్ప కాలజ్ఞాని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, బిఆర్ఎస్ నాయకులు శ్రీధర్‌చారి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ దైవచింతనను అలవర్చుకోవాలి

-మెదక్ ఎంపి రఘునందన్‌రావు

రామచంద్రాపురం, మే 19, ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు దైవ చింతనను అలవర్చుకోవాలని మెదక్ ఎంపి మాధవేని రఘునందనరావు సూచించారు. సోమవారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలకు ఎంపి రఘునందన్‌రావు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టాపనకు చేరుకుని ఎంపి రఘునందన్‌రావును ఘనంగా సత్కరించారు. నిత్యం ప్రతివ్యక్తి కొంత సమయాన్ని ఆధ్యాత్మికకు కేటాయించాలని, దైవ కృపతో తమ పనులు సవ్యంగా సాగుతాయని గుర్తు చేశారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందచేస్తామన్నారు. కార్యక్రమంలో తెల్లాపూర్ బిజెపి మున్సిపాలిటీ అధ్య క్షుడు రాంబాబుగౌడ్, ఆలయ కమిటి బాధ్యులు పాల్గొన్నారు.

జాతీయోద్యమ స్ఫూర్తితో ఉద్యమించాలి

ఎస్ఎఫ్ఐ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు అతిమేల మానిక్

మాట్లాడుతున్న అతి మేల మాణిక్

సంగారెడ్డి మున్సిపాలిటీ, మే 19, ప్రభాతవార్త : జాతీయోద్యమ స్ఫూర్తితో అందరికీ విద్య వైద్యం ఉద్యోగం కోసం ఉద్యమించాలని విద్యార్థుల హక్కుల సాధన కోసం సమరశీల పోరాటాలు నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు అతిమేల మానిక్ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా విద్యా వైజ్ఞానిక క్లాసులు సోమవారం రెండోరోజు జాతీయోద్యమంలో విద్యార్థుల పాత అనే అంశంపై బోధించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి రాజేష్ జిల్లా అధ్యక్షుడు ఇ మహేష్ జిల్లా సహాయ కార్యదర్శి అర్జున్ జిల్లా కమిటీ సభ్యురాలు సాక్షి నాయకురాలు పూజ భాగ్యశ్రీ పవన్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ రిటైర్మెంట్ ఉద్యోగులకు సంగారెడ్డిలోనే హెల్త్ కార్డులు

హెల్త్‌కార్డులు అందజేస్తున్న అధికారులు

సంగారెడ్డి మున్సిపాలిటీ మే 19 ప్రభాతవార్త : పదవీ విరమణ పొందిన ఆర్టీసీ ఉద్యోగుల సౌకర్యార్థం హెల్త్‌కార్డుల గురించి హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేకుండా సంగారెడ్డిలోనే దిగే విధంగా ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ సంఘం నాయకులు పల్లె కృష్ణమూర్తి అన్నారు. ఎవరు ఎప్పుడు ఎక్కడ ఫొటోలు దిగాలని విషయాన్ని సమాచారం ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. రిటైర్డ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆర్టీసీ ఎండి సజ్జనర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి అవకాశం కల్పించారని తెలిపారు. సదుపాయం కల్పనకు సహకరించిన రీజనల్ మేనేజర్‌కు, ఏంటి సజ్జనల్ కృతజ్ఞతలు తెలిపారు. సంఘం నాయకులు మురళి, బి కే మూర్తి, మెకానిక్ మురళి, బాలరాజ్ ,సత్తయ్య, నాగేశ్వరావు, దుర్గ రాములు, మల్లేశం, జాన్ తదితరులు పాల్గొన్నారు.

వడ్లు కొనుగోలు చేయాలని రైతుల ఆందోళన

శివ్వంపేట, మే 19 (ప్రభాతవార్త) : కొనుగోలు కేంద్రాల వద్ద నెల రోజులు గడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలేదని నర్సాపూర్ తూప్రాన్ ప్రధాన రహదారిపై సోమవారం రైతులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ నెల రోజులు గడచిన వడ్ల కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అకాల వర్షాలకు వడ్లు తడిసి మొలకలు ఎత్తుతున్న కొనుగోలు చేయకుండా ఇబ్బందులు పెడుతున్నారని రైతులు మండిపడ్డారు. తక్షణమే వడ్లు కొనుగోలు చేయాలని కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తే తప్పకుండా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు అల్లాపురం వీరేష్, కుమ్మరి హనుమంత్, కొత్త కుమ్మరి సత్యనారాయణ, బొట్టు కిషన్, కుమ్మరి రవి, ఈసుగారి మధు, తీగల శీను, బేగారీ రాములు పాల్గొన్నారు.

ప్రధాన రహదారిపై ధర్నా చేస్తున్న రైతులు